**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 22-03-2025 | సంపుటి : 11 | సంచిక : 66 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# సీఎం చంద్రబాబు మరో సంచలన నిర్ణయం




తిరుపతి: తిరుపతిలోని అలిపిరి వద్ద ఏర్పాటు చేసే ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుమతి రద్దు చేశారు. ఈ నిర్ణయంపై భక్తులు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అనేక హిందూ సంస్థలు ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. హిందువుల మనోభావాలను అర్థం చేసుకున్న సీఎం చంద్రబాబు ఈరోజు అలిపిరి వద్ద ఉన్న 35 ఎకరాల స్థలాన్ని టీటీడీకే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి వద్ద చంద్రబాబుకు హిందూ సంస్థల ప్రతినిధులు పాదాభివందనం కార్యక్రమం చేపట్టారు. కొబ్బరికాయలు కొట్టి హిందూ సంఘాల ప్రతినిధులు మొక్కులు తీర్చుకున్నారు. నడిచి వెళ్తున్న భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. చంద్రబాబు తన మనవడి పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు వచ్చారు. తిరుమల పర్యటన సందర్భంగా ఈ జీవో రద్దు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్కు కూడా హిందూ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు,లోకేష్,కుటుంబ సభ్యులు





సీఎం చంద్రబాబు మనుమడు దేవాన్ష్? పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం చంద్రబాబు కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యులతో కలిసి ప్రసాదాలు వంపిణీ చేశారు. ప్రసాదాల పంపిణీకి ఒకరోజు అయ్యే ఖర్చును దేవాన్ష్? పుట్టినరోజు సందర్భంగా టీటీడీ అన్నదాన ట్రస్ట్కు చంద్రబాబు విరాళంగా అందజేశారు. తిరుమల: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనార్థం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ గుండా ఆలయంలోకి వెళ్ళారు. చంద్రబాబు నుదుటున నామం.. సంప్రదాయ వస్త్ర ధారణతో శ్రీవారి దర్శనానికి వచ్చారు. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రతా సిబ్బంది ఆలయ పరిసర ప్రాంతాల్లోని అన్ని గేట్లను మూసి వేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోకి భక్తులను ఎవర్ని అనుమతించలేదు. రెండు రోజులపాటు చంద్రబాబు తిరుమలలో పర్యటించనున్నారు.సీఎం చంద్రబాబు మనుమడు దేవాన్ష్? పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం చంద్రబాబు కుటుంబంతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు.తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యులతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రసాదాల పంపిణీకి ఒకరోజు అయ్యే ఖర్చును దేవాన్ష్? పుట్టినరోజు సందర్భంగా టీటీడీ అన్నదాన ట్రస్ట్కు చంద్రబాబు విరాళంగా అందజేశారు. అనంతరం టీటీడీ ఉన్నతాధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులతో తిరుమల క్షేత్ర అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తారు. కాగా తిరుమలకు చేరుకున్న సీఎం చంద్రబాబుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా టీటీడీ అన్నదాన ట్రస్ట్కు చెక్కు ఇచ్చారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు సీఎం హోదాలో రెండోసారి తిరుమల పర్యటనకు వచ్చారు.

# అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి..
## కులగణనపై మళ్లీ రాహుల్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: కులగణన డిమాండ్ను లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అసమానత్వం, విపక్షపై నిజం నిగ్గుతేలాలంటే కులగణన ( కీలకమైన ముందడుగు అవుతుందని చెప్పారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ చైర్మన్, విద్యావేత్త సుఖ్దేవ్ థోరట్తో తాను ముఖాముఖీ జరిపిన ఒక వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు.''ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త, దళిత అంశాలపై నిపుణుడు, తెలంగాణలో కులగణనపై అధ్యయన కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ థోరట్తో సమగ్రమైన చర్చ జరిపాను. మహద్ సత్యాగహపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటం పైన చర్చి ంచడం జరిగింది" అని రాహుల్ తెలిపారు. ఇది సమానత్వం, గౌరవానికి సంబంధి ంచిన పోరాట మని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగ ుతోందని అన్నారు. అసమానత్వం, వివక్షపై నిజానిజాలు బయటప డాలంటే కులగణన అనేది కీలకమైన అడుగు అవుతుందని, దీనిని వ్యతిరేకిస్తున్నా వారు మాత్రం నిజాలు బయటపడరాదని కోరుకుంటున్నారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల ఇప్పటికీ అసంపూర్తిగానే మిలిగిపోయిందని, ఇది గతానికి చెందిన పోరాటం మాత్రమే కాదని, ఇప్పటికీ పోరాటం సాగుతోందని, పూర్తి శక్తియుక్తులతో అంతా కలిసి పోరాడాలని రాహుల్ అన్నారు.

# 100 కోట్ల టన్నులు దాటిన బొగ్గు ఉత్పత్తి




న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 202324 (2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు) 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది.'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు.అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది,

# ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు
## పరీక్ష కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విజయవాడ,మార్చి21: జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని, పొరపాట్లకు తావులేకుండా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ సూర్యారావుపేటలోని కర్నాటి రామ్మోహన్రావు మునిసిపల్ ఉన్నతపాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందీ లేకుండా విద్యార్థులు పరీక్ష రాసేందుకు పాఠశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి , ఇతర వసతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలోనూ ఎలాంటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

# స్పీడందుకున్న విశాఖ మెట్రో పనులు..
## మంత్రి నారాయణ కీలక ఆదేశాలు




విశాఖపట్నం: భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు.ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉ ందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో ఇవాళ(శుక్రవారం) మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. భోగాపురం ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఇవాళ వీఎంఆర్డీఏ పరిధి మాస్టర్ ప్లాన్పై సమీక్ష చేశామని అన్నారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్ ఆన్లైలో ఉంచుతామని అన్నారు.ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ వైడింగ్ తప్పదని అన్నారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉ న్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.టౌన్ ప్లానింగ్లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు,మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్,టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత,క్రెడాయ్, నరెడ్కో,ఎల్టీపీ అసోసియేషన్ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చ?ంచినట్లు మంత్రి నారాయణ తెలిపారు..ఇటీవల తీసుకొచ్చిన సంస్కరణలను పగడ్బందీగా అమలుచేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు.ఇవాళ వైజాగ్ అభివృద్ధిపై జరిగిన సమీక్షలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు.

# అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి..
## కులగణనపై మళ్లీ రాహుల్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: కులగణన డిమాండ్ను లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అసమానత్వం, విపక్షపై నిజం నిగ్గుతేలాలంటే కులగణన ( కీలకమైన ముందడుగు అవుతుందని చెప్పారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ చైర్మన్, విద్యావేత్త సుఖ్దేవ్ థోరట్తో తాను ముఖాముఖీ జరిపిన ఒక వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు."ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త, దళిత అంశాలపై నిపుణుడు, తెలంగాణలో కులగణనపై అధ్యయన కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ థోరట్తో సమగ్రమైన చర్చ జరిపాను. మహద్ సత్యాగహపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చి ంచడం జరిగింది" అని రాహుల్ తెలిపారు. ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాట మని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగ ుతోందని అన్నారు. అసమానత్వం, వివక్షపై నిజానిజాలు బయటప డాలంటే కులగణన అనేది కీలకమైన అడుగు అవుతుందని, దీనిని వ్యతిరేకిస్తున్నా వారు మాత్రం నిజాలు బయటపడరాదని కోరుకుంటున్నారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల ఇప్పటికీ అసంపూర్తిగానే మిలిగిపోయిందని, ఇది గతానికి చెందిన పోరాటం మాత్రమే కాదని, ఇప్పటికీ పోరాటం సాగుతోందని, పూర్తి శక్తియుక్తులతో అంతా కలిసి పోరాడాలని రాహుల్ అన్నారు.రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తప్పికొట్టింది. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ ఆశ్రితపక్షపాతం, ఫ్యూడల్ మనస్తత్వాన్ని చాటుతోందని ఆ పార్టీ నేత సీఆర్ కేశవన్ అన్నారు. ప్రజాజీవితంలో కఠోర శ్రమతో ఎంతో పేరు తెచ్చుకున్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నేతలను నిరంతరం అవమానపరచే చరిత్ర కాంగ్రెస్దని విమర్శించారు.

# సంపాదకీయం

శనివారం 22-03-2025

## యాంటీ ఇండియా టెర్రరిస్టుల గుండెల్లో టెర్రర్

ఎప్పుడు ఎవడొస్తాడో తెలియదు! ఎలా వేసేస్తాడో అర్థం కాదు! వారి చావు ఎంత ఘోరంగా ఉంటుందో.. అస్సలు ఊహించలేరు. వారి నేల మీదే.. క్షణాల్లో ఖతమైపోతున్నారు. టెర్రర్ ఎటాక్స్‌ని ప్లాన్ చేస్తున్న టెర్రరిస్టులందరి గుండెల్లో ఇప్పుడు టెర్రర్ మొదలైంది. పాకిస్థాన్ ఉగ్రవాదులకైతే.. కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఎక్కడున్నా.. ఎంత రహస్య ప్రదేశంలో దాక్కున్నా.. వారి చావు వారిని వెతుక్కుంటూ వచ్చేస్తోంది. ఒక్కొక్కరి ప్రాణాలు తీసేస్తోంది. గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో వరుసగా హతమవుతున్నారు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులు. మొన్నటికి మొన్న కుల్ భూషణ్ జాదవ్ కిడ్నాప్ వెనకున్న మతపెద్ద హతమయ్యాడు. ఇప్పుడు.. 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి అయిన హాఫీజ్ సయీద్ మేనల్లుడు.. అబూ కతల్ పాకిస్థాన్‌లోనే ఖతమయ్యాడు. కొన్నాళ్లుగా గుర్తుతెలియని వ్యక్తులు అనేకమంది భారత వ్యతిరేక శక్తులను ఖతం చేస్తున్నారు. లేటెస్ట్‌గా.. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా వ్యవస్థాపకుడైన హాఫీజ్ సయీద్ మేనల్లుడు.. అబూ కతల్ హతమయ్యాడు. తన అనుచరులతో కాన్వాయ్‌లో వెళ్తుండగా.. ఒక్కసారిగా గుర్తు తెలియని వ్యక్తులు బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో అబూ కతల్‌తో పాటు అతని బాడీగార్డ్స్ కూడా చనిపోయారు. నిత్యం పాకిస్థాన్ ఐఎస్ఐ నీడలో సంచరించే అబు కతల్‌ని.. ఇలా లేపేయడం హాట్ టాపిక్‌గా మారింది. హాఫీజ్ సయీద్, అబూ కతల్ హిట్ లిస్టులో ఉన్నారని ఐఎస్ఐకి తెలుసు. వాళ్లను.. పదేళ్లుగా జాగ్రత్తగా కాపాడుతూ వస్తుందనే సమాచారం ఉంది. అబూ కతల్‌కి ఐదు మారుపేర్లు ఉన్నాయి. హాఫీజ్ సయీద్.. లష్కరే తోయిబాకి చీఫ్ అయినా.. తన మేనల్లుడైన అబూ కతల్‌ని చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా నియమించాడు. ప్లాన్ హాఫీజ్ వేస్తే.. దానిని అమలు చేసేది అబు కతల్.లష్కరే తోయిబా ఉగ్రవాది అబూ కతల్.. ఇండియాలో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ఉన్నాడు. 2023లో రాజోరి జిల్లాలో జరిగిన ఉగ్ర దాడి, 2024 రియాసి జిల్లాలో జరిగిన బస్సు దాడిలో పాల్గొన్నాడు అబూ కతల్. ఇవి మాత్రమే కాదు జమ్ముకశ్మీర్‌లో అనేక దాడులకు ఇతనే బాధ్యుడు. అందువల్ల.. ఎన్ఐఏతో పాటు ఇండియన్ ఆర్మీ, ఇతర భద్రతా సంస్థల హిట్ లిస్టులో ఉన్నాడు. 2024 జూన్ 9న రియాసి జిల్లాలో.. శివకోరి గుహలో ఉన్న శివాలయాన్ని దర్శించుకునేందుకు వెళ్తున్న హిందూ యాత్రికుల బస్సుపై దాడి చేశారు.అబూ కతల్ నాయకత్వంలో జరిగిన ఈ దారుణమైన దాడిలో.. 9 మంది పౌరులు మరణించారు. 40 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడి తర్వాత రియాసి జిల్లాలో కొత్త భయాందోళన మొదలైంది. 2023 జనవరిలో రాజోరి జిల్లాలోని దంగ్రీ గ్రామంలో నలుగురు ఉగ్రవాదులు ప్రవేశించి.. పౌరులని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారు. ఈ ఉగ్రదాడిలోనూ అబూ కతల్ పాత్ర ఉంది. ఈ దాడిలో ఇద్దరు పిల్లలు సహా ఏడుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు.జమ్ముకశ్మీర్ సరిహద్దు గ్రామాల్లోని యువకులకు డబ్బు ఆశ చూపి.. లష్కరే తోయిబాలోకి రిక్రూట్ చేస్తున్నాడు అబు కతల్. అదొక్కటే కాదు.. మైనారిటీ సమాజానికి చెందిన పౌరులని, భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని ఎటాక్స్ చేయడంలో అబూ కతల్ పాత్ర ఉంటుంది. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడం, బోర్డర్ దాటి చొరబడటం, పౌరులని లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం, అశాంతి సృష్టించేందుకు ప్రయత్నించడం లాంటివన్నీ.. అబూ కతల్ కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. వీటన్నింటిపై లోతైన దర్యాప్తు తర్వాత ఐదుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. వీరిలో ముగ్గురు పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా కమాండర్లు ఉన్నారు. అందులో.. అబూ కతల్, సైఫుల్లా అలియాస్ సాజిద్ జట్, మహమ్మద్ ఖాసిం ఉన్నారు.జమ్ముకశ్మీర్‌ని అస్థిరపరిచేందుకు దాడులు ప్లాన్ చేయడం, పాకిస్థాన్ నుంచి వచ్చే సూచనల్ని అమలు చేయడం లాంటివి చేయడంలో ఇతనిదే కీలకపాత్ర. అలాంటి.. అబూ కతల్ ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమవడంతో.. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరాటంలో.. ఓ ముఖ్యమైన పరిణామానికి నాంది పలుకుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయ్. పాకిస్థాన్ టెర్రరిస్టులకు, ఖలిస్థాన్ వేర్పాటువాదులందరికీ.. ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల భయం పట్టుకుంది. ఇదంతా.. కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. కొన్ని నెలలుగా నడుస్తున్న వ్యవహారమే. ఇప్పటికే.. ఈ తరహాలో చాలా మంది హతమయ్యారు. ఇక ముందు కూడా ఇది కొనసాగుతుందనే సంకేతాలిస్తున్నారు.ఊరు లేదు.. పేరు లేదు.. స్ట్రాంగ్ ఎవిడెన్స్ లేదు. ఉగ్రవాదులను ఏరిపారేస్తున్న గుర్తు తెలియని వ్యక్తుల జాడ కూడా తెలియట్లేదు. ఎవరు చంపేస్తున్నారో అస్సలు అర్థం కావట్లేదు. ఇదంతా.. మూడు నాలుగేళ్లుగా జరుగుతున్న వ్యవహారమే. ఇప్పటికే.. ఇలాంటి హత్యలు చాలానే జరిగాయ్. సిరీస్ ఆఫ్ ఈవెంట్స్‌ని చూశాక.. ఇప్పుడిప్పుడే అందరిలోనూ అనుమానం కలుగుతోంది. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులందరినీ.. ఒకరి తర్వాత ఒకరిని హతమారుస్తున్నారు గుర్తు తెలియని వ్యక్తులు.ముఖ్యంగా.. భారత్‌కు శత్రువులుగా ఉన్న వాళ్లు, ఇండియా హిట్ లిస్టులో ఉన్న వాళ్లంతా.. విదేశాల్లో హతమైపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.దాడులు చేస్తుండటంతో.. . లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు, జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు అత్యంత సన్నిహితులైన వాళ్లు కూడా.. గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమయ్యారు. భారత వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న ఎందరో తీవ్రవాదులు, ఖలిస్థానీ ఉగ్రవాదులంతా ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారు. లష్కరే తోయిబాకు చెందిన అబ్దుల్ సలామ్ భుట్టావి, జియార్ రెహమాన్, అబూ ఖాసిం, ముఫ్తీ ఖైజర్ ఫరూక్, సర్దార్ హుస్సేన్ లాంటివాళ్లంతా..

# కేటీఆర్ పాదయాత్రకు అంతా సిద్ధం



హైదరాబాద్, మార్చి 21, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్త టూర్ ప్రారంభమైంది. తెలంగాణ జిల్లాల్లోని పార్టీ కార్యకర్తలతో ఆయన సమావేశమవుతున్నారు. సూర్యపేట జిల్లా బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ భేటీ అయ్యారు. సడెన్‌గా ఇలా కార్యకర్తల వద్దకు వెళ్లాలనే నిర్ణయం వెనుక చాలా పెద్ద కారణమే ఉంది.ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం. 25 సంవత్సరాలు పూర్తి చేసుకోనుంది గులాబీ పార్టీ. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సంబరాలు తెలంగాణ వ్యాప్తంగా జరుపుకోవాలని ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. పార్టీ ప్లీనరీ సభ, ఏప్రిల్ 10 నుంచి 27వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఏప్రిల్ 27వ తేదీన వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై కేటీఆర్ ఈ భేటీల్లో చర్చిస్తారు. దీని కోసం అన్ని జిల్లాల్లో సన్నాహక సభలు నిర్వహించనున్నారు.తెలంగాణ వ్యాప్తపర్యటన ఇప్పుడు పార్టీ వర్గాల్లోను, రాజకీయంగాను చర్చ సాగుతోంది. పార్టీకి కేటీఆర్ అండ్ హరీశ్‌రావు రెండు కళ్లు. 2018 ఎన్నికల తర్వాత కేటీఆర్‌కు వర్కింగ్ ప్రసిడెంట్‌గా కేసీఆర్ ప్రమోషన్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచిన తర్వాత కేసీఆర్ కేబినెట్‌లో కేటీఆర్‌తోపాటు హరీశ్‌రావుకు చోటు కల్పించలేదు. పార్టీలో కేటీఆర్‌కు ప్రమోషన్ ఇచ్చిన కేసీఆర్ హరీశ్‌కు ఏడాది తర్వాత ఆర్థికమంత్రిగా ఛాన్స్ ఇచ్చారు. గత శాసనసభ ఎన్నికల్లోను కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తే హరీశ్‌రావు మాత్రం మెదక్ జిల్లాకే పరిమితమయ్యారు. హరీశ్‌రావును కూడా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించేలా చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్న వాదన హరీశ్ అభిమానులు, పార్టీ నేతలు ప్రస్తావిస్తుంటారు. గతంలో ఇలా లీడ్ తీసుకొని పార్టీ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్న సందర్భాలు చాలా తక్కువ. ప్రత్యేక కార్యక్రమాలకే వెళ్లారు తప్ప ఇలా ఎప్పుడూ వెళ్లలేదు. ఇప్పుడు మాత్రం రాష్ట్రవ్యాప్తంగా టూర్ పెట్టుకున్నారు. ఈ మధ్య కాలంలోనే కేటీఆర్ మనసులో మాట చెప్పారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ప్రకటించారు. అప్పట్లో ఇదో పెద్ద చర్చకు దారి తీసింది. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచనతోనే ఈ ప్రకటన చేశారా లేక కేటీఆర్ తనకు తానుగానే కార్యాచరణ ప్రకటించారా అన్న డిస్కషన్ పార్టీ వర్గాల్లో నడిచింది. ఇప్పుడు పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తోంది. దీన్ని విజయవంతం చేసే బాధ్యతను వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ అప్పగించారు. అందుకే కేటీఆర్ రాష్ట్ర టూర్ చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో సన్నాహక సభలు నిర్వహించి పార్టీ నేతలతో మాట్లాడతారు. ఇది కేవలం సిల్వర్ జూబ్లీ వేడుకల కోసం చేస్తున్న సన్నాహకం మాత్రమే కాదంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇది ఓ రకంగా పార్టీ అంతా కేటీఆర్ కనుసన్నల్లోకి తీసుకొచ్చే ఎత్తుగడగా చెబుతున్నారు. కేటీఆర్‌కు కీలక బాధ్యతలు అప్పగిస్తారని ఎప్పటి నుంచో చర్చ నడుస్తున్నా అదే టైంలో సీనియర్ అయిన హరీశ్ పరిస్థితి ఏంటీ ఏ బాధ్యతలు అప్పగిస్తారనే మాట కూడా వినిపిస్తోంది. గులాబీ పార్టీలో సీనియర్ లీడర్లలో హరీశ్ రావు ఒకరు. పార్టీ ట్రబుల్ షూటర్‌గా ఆయనకు పేరు ఉంది. కేసీఆర్ పార్టీపరంగా అప్పగించే ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించడంలో దిట్ట. పార్టీలో ఏ సంక్షోభం వచ్చినా దాన్ని చల్చార్చేది హరీశ్ రావేనని పార్టీ నేతలు చెబుతారు. అటు పార్టీ సీనియర్లను, జూనియర్లను సమన్వయం చేస్తూ పార్టీకి అనుసంధానకర్త పాత్ర పోషిస్తారని టాక్. పార్టీలో కేటీఆర్ కన్నా హరీశ్‌రావే సీనియర్. అయితే కేటీఆర్‌కు ప్రమోషన్ ఇచ్చిన కేసీఆర్ హరీశ్ రావు పాత్ర మాత్రం తేల్చలేదు. మరి ఇప్పుడు గులాబీ సంబరాల సన్నాహక సభలకు కేవలం కేటీఆర్ ఒక్కరే వెళ్తారా... లేక హరీశ్ రావు కూడా జిల్లాలు పర్యటిస్తారా అన్న స్పష్టత ఇంకా లేదు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు, పార్టీ సభ్యత్వ నమోదు, ఏప్రిల్ 27 నాటి బహిరంగ సభ నిర్వహణకు టైం లేదు. దీంతో జిల్లాల పర్యటన బాధ్యతలు హరీశ్‌రావుకు కూడా అప్పగిస్తారా అప్పగించరా అన్న ఉత్కంఠ నెలకొంది. సాధారణంగా భారీ బహిరంగ సభలను విజయవంతం చేసే బాధ్యతలను హరీశ్ రావుకే ఎక్కువగా కేసీఆర్ అప్పగించిన సందర్భాలు ఉన్నాయి. వాటిని విజయవంతం చేసిన చరిత్ర హరీశ్ రావుకు ఉంది. ఏప్రిల్ 27వ తేదీ భారీ బహిరంగ సభ బాధ్యతలు హరీశ్ రావుకే అప్పగించవచ్చన్న వార్తలు వస్తున్నాయి.పార్టీలో ఉద్యమం నాటి నుంచి తనకుంటూ ప్రత్యేక పాత్ర పోషిస్తున్న ఎమ్మెల్సీ కవితకు అప్పగించే బాధ్యతలు ఏంటనే మరో చర్చ నలుగుతోంది. మద్యం కేసులో జైలుకు వెళ్లి వచ్చినప్పటి నుంచి కవిత దూకుడుగా రాజకీయాల్లో పాల్గొంటున్నారు. ఎస్సీ, బీసీ వర్గాల సమస్యలు, డిమాండ్లపై సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీకి కౌంటర్లు ఇస్తూ పార్టీని బలోపేతం చేసే విషయంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమెకు కూడా ఎలాంటి పార్టీ పదవి ఇవ్వలేదు. కేటీఆర్‌కు పార్టీలో లీడింగ్ పోజిషన్ ఇచ్చిన కేసీఆర్, హరీష్ అండ్ కవితకు అప్పగించే బాధ్యతలు ఏంటనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. వీరంతా కేసీఆర్ కుటుంబ సభ్యులే. అయినా ఉద్యమాలు చేశారు. రాజకీయాల్లో కూడా ప్రూవ్ చేసుకున్నారు. పార్టీ క్యాడర్‌పై ఈ ముగ్గురి ప్రభావం చాలా ఉంటుంది. అందుకే హరీశ్రావు, కవితకు భవిష్యత్ ఏంటని పార్టీలో వారి పాత్ర గురించే అందరూ ఎదురు చూస్తున్నారు.

# కొల్లగొడుతున్న ప్రకృతి సంపద...

ఆదిలాబాద్, మార్చ్ 21ఆదిలాబాద్ జిల్లాలో అక్రమ మొరం తవ్వకాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. మొరం వ్యాపారులు కొంమంది స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేక కొందరు, కొన్ని ప్రాంతాలకే అనుమతులు తీసుకొని పలు చోట్ల అక్రమంగా మొరం తవ్వేస్తున్నారు. అధికారుల నిఘా కరువవ్వడంతో వ్యాపారస్తులు విచ్చలవిడిగా తమ దందాను కొనసాగిస్తున్నారు.ప్రకృతి సంపదను కొల్లగోడుతున్న మొరం బాకాసుర్లు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న కోట్లు దండుకొంటున్నారు. ఎత్తయిన గుట్టలతో పాటు సమాంతరంగా ఉన్న గట్టి నేలలను ఇలా దేన్ని వదలకుండా ఇష్టానుసారంగా దందా కొనసాగిస్తున్నారు. జిల్లాలోని బోథ్, తలమడుగు, తాంసి, నేరడీగొండ, భీంపూర్ బేలా, జైనథ్, అదిలాబాద్ రూరల్ మండలంలోని పలు ప్రాంతాలు, ఇచ్చోడ, వంటి ఏరియాలలో అక్రమ దందా కొనసాగుతున్నాయి. అక్రమంగ మొరం దందా చేస్తున్న వ్యాపారులు ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. చెట్లు పుట్టలే కాదు పెద్దపెద్ద గుట్టలను సైతం వదలడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అక్రమంగా మొరం తవ్వేస్తూ నెల మట్టం చేసేస్తున్నారు. ముఖ్యంగా మారుమూల మండలాల్లో మొరం తవ్వకాలు కొనసాగుతున్నాయి. దర్జాగా మొరం తవ్వకాలు చేపడుతున్న మొరం భకాసురులు కోట్లకు పడగేత్తుతున్నారు. ఫలితంగా విలువైన గుట్టలు, ప్రకృతి సంపద కనుమరుగు అవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా అక్రమ మొరం తవ్వకలతో పలు ప్రాంతాల్లో గుంతలు ఏర్పడుతు న్నాయి. గ్రామ శివారుల్లోని ప్రభుత్వ భూముల్లో మొరం కోసం లోతుగా తవ్వేస్తుండడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతు న్నాయి. దింతో ఈ గుంతల్లో వర్షపు నీరు నిండి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికి మొరం కోసం తవ్విన గుంతల్లో చిన్నారులు పడి మృతి చెందిన ఘటనలు చాలానే ఉన్నాయి.వన్య ప్రాణులు సైతం గుంతలలో పడి ప్రాణాలను కోల్పోతున్నాయి. ఇటీవల ఆదిలాబాద్ రూరల్ మండలం యపల్ గూడలో గుంతలో పడి ఓ బాలుడు మృతి చెందారు. బంగారు గూడ సమీపంలో గుంతలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడటంతో ఓ మహిళ దుర్మరణం చెందింది. ఇలాంటి ఘటనలు పలు చోట్ల చోటుచేసుకున్నాయి.జిల్లాలో కొనసాగుతున అక్రమ్న మొరం తవ్వకాలను కడ్డడి చేయాల్సిన అధికారులు వ్యాపారస్తుల నుండి మామూళ్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దింతో ఎలాంటి భయం లేకుండా మొరం బాకాసురులు నెలల తరబడి జేసీబీ, క్రేన్ ల సహాయంతో రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటల పాటు మొరం ను

తవ్వేస్తున్నారు.టిప్పర్ లలో తవ్విన మొరం ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ దందా ను కట్టడి చేయాల్సిన అధికారులు నామమాత్రంగా దాడులు చేస్తూ వ్యాపారస్థులకు సహకరిస్తున్నరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడిగేవారు ఎవరు లేరు కదా అని విచ్చల విడిగా తమ పని కానిచ్చేస్తు ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్నారు. గత పది సంవత్సరాల కాలం నుంచి తవ్వకాలు ఇంకా ఎక్కువగానే జరుగుతుండడం గమనార్హం. ఈ దందాను అడ్డుకునే నాథుడే కరువయ్యాడు.రోజుకు వందల కొద్ది టిప్పర్లలో మొరం ను తరలిస్తూ ప్రకృతిని కొల్లగొడుతున్నారు. మొరం భకాసురులు చేస్తున్న ఈ ఆక్రమ తవ్వకాలపై అడ్డూ అదుపు లేకుండా పోయింది. పల్లెల్లో శివారు ప్రాంతాలన్నీ మొరం అక్రమ తవ్వకాలతో చెరువులను తలపిస్తున్నాయి ప్రకృతి సంపదను దోచుకుంటున్న మొరం భకాసురులపై ఇకనైనా ప్రభుత్వం, అధికారులు దృష్టి సారించి కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైన ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద పెద్ద మొరం గుంతలు ఏర్పడే అవకాశం ఉంది.

## కటకటాల్లోకి నిమ్మకాయల బాబా

కరీంనగర్, మార్చి 21, ఎన్ని మోసాలు జరుగుతున్నా ఎంతమంది మోసపోతున్నా బాబాలపై నమ్మకాలు చచ్చిపోవడం లేదు. అందుకే దీన్నే అవకాశంగా తీసుకుంటున్న కేటుగాళ్లు బాబాల అవతారంలో జనాలను నిలువు దోపిడీ చేస్తున్నారు. అలాంటి ఘటన సిరిసిల్లా జిల్లాలో వెలుగు చూసింది. నిమ్మకాయలతో ఆరోగ్యాలు బాగు చేస్తానని చెప్పే ఓ బాబా మోసాలకు పోలీసులు చెక్ పెట్టారు. ఆర్థిక, వ్యక్తిగత, మానసిక, ఆరోగ్య సమస్యలు నయం చేస్తామంటూ వేములవాడకు చెందిన ఓ వ్యక్తి బాబా అవతారం ఎత్తాడు. బాపు స్వామి పేరుతో స్థానికంగా ప్రజలను తన వద్దకు రప్పించుకొని మోసాలకు పాల్పడేవాడు. ఈ బాపు స్వామి నిజస్వరూపం తెలియని ప్రజలు అమాయకంగా నమ్మారు. ఆ నమ్మకాన్ని తనకు అనుకూలంగా మలుచుకున్నాడు బాపు స్వామి. పూజలు చేసి సమస్యలు లేకుండా చేస్తామని చెప్పి మహిళలను లోబరుచుకుంటున్నాడు.



మంత్రించిన నిమ్మకాయలు ఇస్తే అన్నీ నయం అవుతాయని నమ్మించి మోసాలకు పాల్పడ్డాడు. ప్రత్యేక పూజలు పేరుతో నిమ్మకాయలను ఇచ్చేవాడు. అందులో ఎవరికీ తెలియకుండానే మత్తుమందు చల్లేవాడు. దాని వాసన పీల్చే మహిళలు స్పృహతప్పి పడిపోయేవాళ్లు. అలాంటి వాళ్లపై లైంగిక దాడులకు పాల్పడేవాడు ఈ బాబా. ఆ దృశ్యాలను రికార్డు చేసి బాధితులను బ్లాక్ మెయిల్ చేసేవాడీ బాబా. చాలా మంది బాబా బాధితులు భయంతోనో వేర్వేరు కారణాలతో నోరు విప్పేందుకు భయపడేవాళ్లు. అయినా కొందరు పోలీసులు ఫిర్యాదు చేశారు. బాధితుల నుంచి ఫిర్యాదు అందుకున్న పోలీసులు నిఘా పెట్టారు. దొంగబాబాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతని వద్ద సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. అందులో వందల మంది మహిళల వీడియోలు ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో బాబాను అరెస్టు చేశారు. అనంతరం రిమాండ్‌కు తరిలించారు. ఇలాంటి బాబాలను అసలు నమ్మొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# ఎంత వ్యత్యాసమో...రంగారెడ్డికి... ములుగుకు...

హైదరాబాద్, మార్చి 21, తెలంగాణ రాష్ట్రంలో 2023-24 సంవత్సరపు 33 జిల్లాల జీడీడీపీ లెక్కలను ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టింది. తెలంగాణ సోషియో ఎకనామిక్ అవుట్ లుక్ -2025 బుక్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. 33 జిల్లాల్లో జీడీడీపీలో రంగారెడ్డి జిల్లా తొలిస్థానంలో ఉండగా, ములుగు జిల్లా చివరలో ఉంది.జీ.ఎస్.డీ.పీ అనేది రాష్ట్ర ప్రగతికి సూచికగా ఆర్థిక నిపుణులు చెబుతారు. జీ.ఎస్.డీ.పీ అంటే గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రోడక్ట్ అంటారు. అదే దేశం విషయానికి వస్తే జీడీపీగా అంటే గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌గా లెక్క గడతారు. ఇక జిల్లా పరిధిలో చూస్తే దాన్ని జీడీడీపీ అంటే గ్రాస్ డిస్ట్రిక్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌గా లెక్క గడతారు. ఒక ఏడాదిలో ఆ దేశంలో ఉత్పత్తి అయిన వ్యవసాయ, పారిశ్రామిక, సేవల రంగాల ఉత్పత్తుల విలువను స్థూల జాతీయోత్పత్తి విలువ ( జీడీపీ) అదే రాష్ట్రంలో అయితే జీఎస్డీపీగా, జిల్లా పరిధిలో జీడీపీపీ లెక్క గడతారు. ఇలా చూస్తే 3,12,998 రూపాయలతో రంగారెడ్డి జిల్లా తొలి స్థానంలో ఉండగా రూ. 2,57,949 తో హైదరాబాద్ జిల్లా రెండోస్థానంలో నిలిచింది. మేడ్చల్ -మల్కాజ్ గిరి జిల్లా రూ.1,04,710తో మూడో స్థానంలో నిలిచాయి. ములుగు జిల్లా రూ.8,873తో చిట్ట చివరి స్థానంలో ఉంది. రాష్ట్రతలసరి ఆదాయం రూ.4 లక్షల దిశగా దూసుకెళు న్నది. 2024?25 సంవత్సరంలో 3.80 లక్షలకు చేరింది. నిరుడు పర్ క్యాపిటా ఇన్కం రూ.3,46,457 తో పోల్చినప్పుడు ఈసారి రూ.32,452 పెరిగి, 9.6% వృద్ధి రేటు నమోదు చేసింది. దేశ తలసరి ఆదాయం రూ.2,05,579 కన్నా ఇది 1.8 రెట్లు ఎక్కువ. కాగా, తలసరి ఆదాయంలో రంగారెడ్డి, హైదరాబాద్మొదటి రెండు స్థానాల్లో కొనసాగుతుండగా, వికారాబాద్ చిట్టచివరన నిలిచింది. ఈ సారి హనుమకొండ, వికారాబాద్తప్ప మిగిలిన జిల్లాలన్నింటి తలసరి ఆదాయం 2 లక్షల మార్క్ దాటడం విశేషం. 2024--?25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ జీఎస్డీపీ (గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్) రూ.16 లక్షల12 వేల 579 కోట్లకు చేరింది. గతేడాది రూ.14,64,378 లక్షల కోట్లతో పోల్చినప్పుడు 10.1శాతం వృద్ధి రేటు నమోదైంది. దేశ వృద్ధి రేటు(9.9)తో పోలిస్తే ఇది 0.2 ఎక్కువ కావడం విశేషం. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ఈ ఏడాది 4.9 శాతం కాగా, అంతకుముందు రెండేండ్లలో వరుసగా 5, 4.8, 4.9 శాతంగా ఉంది. ఈ లెక్కన నిరుడితో పోలిస్తే జీడీపీలో తెలంగాణ వాటా స్వల్పంగా 0.1 శాతం తగ్గింది. మరోవైపు తెలంగాణ జీఎస్డీపీ కి జిల్లాల నుంచి కంట్రిబ్యూషన్ లో చాలా తేడా కనిపిస్తున్నది. ఐటీ, ఫార్మా, నిర్మాణ, తదితర రంగాలతో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, సంగారెడ్డి, నల్గొండ లాంటి జిల్లాల్లో జీడీడీపీ (గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్) ఎక్కువగా ఉంటే పారిశ్రామికంగా వెనుకబడి, వ్యవసాయం తప్ప మరే ఇతర ఆదాయ వనరులు పెద్దగా లేని ములుగు, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, నారాయణపేట లాంటి జిల్లాల్లో జీడీడీపీ అతి తక్కువ గా ఉంది. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమలన్నీ హైదరాబాద్, దాని చుట్టు పక్కల జిల్లాల్లోనే ఏర్పాటుకావడం, ఇక్కడే రియల్ ఎస్టేట్, సేవా రంగం కూడా విస్తరించడమే ఇందుకు కారణమంటున్నారు. మిగిలిన జిల్లాల్లో ఐటీ, ఇతర పరిశ్రమల ఏర్పాటును ప్రభుత్వాలు ప్రోత్సహించకపోవడంతో కొన్ని జిల్లాలు ఆర్థికంగా వెనుకబడుతున్నాయి. ఫలితంగా ఆయా జిల్లాల నుంచి హైదరాబాద్కు ఉపాధి కోసం వలసలు పెరుగుతున్నాయి.తలసరి ఆదాయంలో రంగారెడ్డి టాప్.. వికారాబాద్ లాస్ట్..2024?--25 సంవత్సరానికి తలసరి ఆదాయంలో రంగారెడ్డి జిల్లా రూ. 10 లక్షల55 వేల913తో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవగా.. వికారాబాద్ జిల్లా రూ. 1,98,401తో చివరి స్థానంలో ఉంది. తలసరి ఆదాయంలోనూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మేడ్చల్లాంటి జిల్లాలు మొదటి నాలుగు స్థానాల్లో ఉండగా, నారాయణపేట, మహబూబాబాద్లాంటి జిల్లాలు అట్టడుగున నిలిచాయి.2014?-15లో 1.24 లక్షలుగా ఉన్న రాష్ట్ర తలసరి ఆదాయం పదేండ్లలో రూ.3.80 లక్షలకు పెరిగింది. అదే సమయంలో పదేండ్ల కింద 2014?-15లో రూ.72,658 కోట్లుగా ఉన్న రాష్ట్ర అప్పులు ఈ ఏడాది ఫిబ్రవరి 28 నాటికి 7 లక్షల38 వేల 707 కోట్లకు చేరాయి. అంటే తలసరి ఆదాయం 305 శాతం పెరిగితే రాష్ట్ర అప్పులు మాత్రం ఏకంగా వెయ్యి రెట్లు పెరగడం గమనార్హం. అంటే రాష్ట్ర అప్పులు పెరిగిన నిష్పత్తిలో తలసరి ఆదాయం పెరగడం లేదని తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.అతి ఎక్కువ తలసరి ఆదాయం కలిగిన 5 జిల్లాలుజిల్లా తలసరి ఆదాయంరంగారెడ్డి 10,55,913
హైదరాబాద్ 5,54,105సంగారెడ్డి 3,45,478
మేడ్చల్? మల్కాజ్గిరి 3,43,130భద్రాద్రి కొత్తగూడెం 3,21,281అతి తక్కువ తలసరి ఆదాయం కలిగిన 5 జిల్లాలు
జిల్లా తలసరి ఆదాయంవికారాబాద్ 1,98,401

# అఖిలప్రియ సొంత పార్టీలో శత్రువులు..

## బయిట పడేదెలా...

కర్నూలు, మార్చి 21, మాజీమంత్రి అఖిలప్రియ నిత్యం కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్ గా ఉంటారు. ఎవరికైనా ప్రత్యర్థి పార్టీల నుంచి శత్రువులుంటారు. కానీ అఖిలప్రియకు మాత్రం శత్రువులందరూ సొంత వాళ్లే. వాళ్లతో ఈమె శతృత్వం పెంచుకుంటుందో లేక అఖిలప్రియతో వాళ్లు విభేదిస్తున్నారో తెలియదు కానీ సొంత పార్టీ నేతలే ఆమెకు ఇబ్బందికరంగా మారారు. ఆళ్లగడ్డ తన సొంత అడ్డా అని భావించిన అఖిలప్రియకు 2019 ఎన్నికల్లో ఓటమి తప్పలేదు. అయితే ఆ ఓటమికి గల కారణాన్ని అఖిల ప్రియ విశ్లేషించుకోకుండా ఈసారి గెలిచిన తర్వాత కూడా అదే పంథాను కొనసాగిస్తుండటంతో పరిస్థితి మారలేదు. తండ్రి, తల్లి కి ఉన్న బంధాలను కావలని తెంచుకున్నట్లే కనపడుతుంది. ఒంటరిపోరు చేయడానికే అఖిలప్రియ ఇష్టపడుతున్నారని స్పష్టంగా తెలుస్తోంది. భూమా శోభానాగిరెడ్డి, నాగిరెడ్డితో అనుచరులు, బంధువులను అఖిలప్రియ ఇప్పటికే దూరం చేసుకున్నారు. సొంత బంధువులను కూడా ఆమె దగ్గరకు రానివ్వడం లేదు. కనీసం వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అఖిలప్రియ 2014లో తల్లి మరణంతో ఆమె రాజకీయాల్లోకి చిన్న వయసులో అడుగు పెట్టారు. వెంటనే ఏకగ్రీవంగా ఆళ్లగడ్డకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వాత తన తండ్రి భూమా నాగిరెడ్డితో కలసి ఆమె టీడీపీలో చేరారు. నాగిరెడ్డి మరణంతో అఖిలప్రియను మంత్రి పదవి వరించింది. అప్పటి నుంచి ఆమె వ్యవహార శైలి మారింది. మంత్రి పదవిలో ఉన్నంత కాలం అయిన వారిని కూడా కాల్చుకుతిన్నారన్న పేరు పొందడంతో 2019 ఎన్నికలలో ఓటమి పాలు కావాల్సి వచ్చింది.. భూమా నాగిరెడ్డికి అత్యంత సన్నిహితుడు ఏవీ సుబ్బారెడ్డితో బద్ధ శత్రుత్వాన్ని పెంచుకున్నారు. బంధుత్వం లేకపోయినా చిన్న నాటి నుంచి మామా అని పిలచే ఏవీతో వైరం ఆమెకు మంచి కంటే చెడు చేసిందనే చెప్పాలి. ఆస్తుల వివాదమే కారణమని చెబుతున్నప్పటికీ, ఆధిపత్య పోరు కోసమేనన్నది అఖిలప్రియను దగ్గర నుంచి చూసిన వాళ్లు చెబుతున్న విషయం. ఏవీతో వైరం చివరకు హత్యలు చేసుకునే వరకూ వెళ్లింది. ఇక అఖిలప్రియ మేనమామ ఎస్.వి. జగన్ తోనూ వైరం పెట్టుకున్నారు. జగన్ మోహన్ రెడ్డి విజయ డెయిరీ ఛైర్మన్ గా ఉన్నారు. ఆయనను ఆ పదవి నుంచి దించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. దీంతో ఎస్వీ కుటుంబం నుంచి కూడా ఆమెకు మద్దతు కొరవడినట్లయింది. వెంకట్రావు ఓపెన్ అయిపోయారుగా సొంత జిల్లా మంత్రులతోనే... ఇక సొంత జిల్లాలోని టీడీపీ నేతలతోనూ ఆమెకు సఖ్యత లేదు. ఏకంగా మంత్రులతోనే అఖిలప్రియ విభేదాలు పెట్టుకున్నట్లే కనపడుతుంది. మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డిలు ఇద్దరూ అఖిలప్రియకు వ్యతిరేకంగానే ఉన్నట్లు కనపడుతుంది. ఆమె వ్యవహరిస్తున్న తీరును ఇద్దరు మంత్రులు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు సమాచారం. వారితో కూర్చోవడం ఇష్టం లేక జడ్పీ సమీక్ష సమావేశానికి తనకు బదులు తన సోదరుడు జగద్విఖ్యాత్ రెడ్డిని పంపడం కూడా వివాదంగా మారింది. మొత్తం మీద అఖిలప్రియ ఏమనుకుంటున్నారో తెలియదు కానీ, నాలుగేళ్లు నా దే రాజ్యం అన్నట్లు వ్యవహరిస్తున్నారని సొంత పార్టీ నేతలే మండిపడుతున్నారంటే ఆమె పునరాలోచించుకోవడం మంచిదన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఏపీలో రెండు కొత్త రైల్వే లైన్లు



ఒంగోలు మార్చి 21, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైలు మార్గాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు కొనసాగుతున్నాయి. అలాగే ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన ఒంగోలు–దొనకొండ, మార్కాపురం –శ్రీశైలం రైలు మార్గాలను ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈ రైల్వే లైన్ల అంశాన్ని లోక్‌సభలో ప్రస్తావించారు. ఈ రైల్వే లైన్లను నిర్మించాలని కేంద్రాన్ని కోరడంతో పశ్చిమ ప్రాంత వాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కేంద్రంలో కదలిక వచ్చి రైల్వేమంత్రి స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారుగతంలోనే ప్రకాశం జిల్లాకు సంబంధించి ఒంగోలు – దొనకొండ రైల్వేలైను నిర్మాణం అంచనాలు తయారుచేయాలని ఆదేశాలు వచ్చాయి. మార్కాపురం నుంచి శ్రీశైలంకు రద్దీ పెరగడంతో ఈ రైల్వేలైను ఉపయోగంగా ఉంటుందని భావించారు. ఈ రైల్వే లైన్ పూర్తి చేస్తే గుంటూరు, విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాల నుంచి శ్రీశైలం వెళ్లే మల్లన్న భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని చెబుతున్నారు. ఈ అంశాన్ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గతంలో కూడా లోక్‌సభలో ప్రస్తావించారు. ప్రకాశం జిల్లాకు సంబంధించి ఈ రెండు కొత్త రైల్వేలైన్లకు అనుమతులు ఇవ్వాలని కోరారు. తాజాగా మరోసారి ఆయన నడికుడి –శ్రీకాళహస్తి రైల్వేమార్గంలో డెమో రైళ్లను నడపటంతో పాటుగా జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని కోరారు. పశ్చిమ ప్రాంతంలోని ఈ మూడు రైల్వేలైన్లు కనుక పూర్తి చేస్తే రైతులకు, ప్రజలకు రవాణా సౌకర్యం కూడా మెరుగవుతుందంటున్నారు.ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం మీదుగా నడికుడి –శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ రైలు మార్గంలో గుంటూరు జిల్లా నడికుడి నుంచి శ్యామలాపురం, దర్శి, పొదిలి వరకు పట్టాల పనులు పూర్తి చేశారు. దర్శి వరకు రైళ్లతో ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. ప్రస్తుతం పొదిలి మండలంలోని దాసళ్లపల్లి, పొదిలిలో స్టేషన్ల నిర్మాణం కొనసాగుతోంది. పొదిలికి సమీపంలోని రాజుపాలెం దగ్గర నిర్మిస్తున్న స్టేషన్‌కు ముందు ట్రాక్ పనులు ప్రారంభం కాలేదు. అక్కడ రైతులు కోర్టుకు వెళ్లడంతో 200 మీటర్ల పనులు నిలిపివేసి.. మిగిలిన చోట్ల పనులు చేపట్టారు. ఈ రైలు మార్గంలో పొదిలి రైల్వేస్టేషన్ అవతల నుంచి కనిగిరి వరకు వాగులపై వంతెనల నిర్మాణాలు పూర్తి చేయగా.. ట్రాక్ పనులు సైతం ముగింపు దశకు వచ్చాయి. పొదిలి, కనిగిరి, పామూరు మీదుగా ఉమ్మడి నెల్లూరు జిల్లా వైపు ట్రాక్ నిర్మాణ పనుల్ని చేపట్టాలని భావిస్తున్నారు. ఈ మేరకు నెల్లూరు జిల్లాలో కూడా ట్రాక్ పనులు త్వరలో ప్రారంభిస్తారని చెబుతున్నారు.

# వెతుకుతున్న నిఘా కళ్లు

విజయవాడ, మార్చి 21, ట్రాఫిక్ పోలీసులు లేరని లైట్ తీసుకున్నారు.. నిబంధనల్ని పట్టించుకోలేదు. కట్ చేస్తే ఆన్‌లైన్‌లో చెక్ చేస్తే వాహనాలకు భారీగా చలానాలు కనిపించాయి. విజయవాడకు చెందిన ఆటో డ్రైవర్ ఒక రెడ్ సిగ్నల్ పడినా పట్టించుకోకుండా జంప్ చేశాడు. రెండు రోజుల తర్వాత ఈ–చలానా చెక్ చేస్తే రెడ్ సిగ్నల్ జంప్ చేసినందుకు రూ.వెయ్యి జరిమానా పడింది. మరో విద్యార్థి హెల్మెట్ లేకుండా ఇద్దరు ఫ్రెండ్స్‌తో కలిసి ఒకే బైక్‌పై ట్రిపుల్ రైడింగ్ చేశారు. దీంతో ఈ బైక్‌కు రూ.2000 జరిమానా పడింది. పోలీసులు లేకుండా జరిమానాలు ఎలా సాధ్యమంటూ ఆరా తీస్తే అసలు సంగతి తెలిసింది.విజజయవాడలో ట్రాఫిక్ కూడళ్లపై పోలీసులు నిఘాను పెంచారు. మొన్నటి వరకు సిగ్నల్స్ దగ్గర వాహనదారులకు అవగాహన కల్పించిన పోలీసులు.. తాజాగా ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ/ ఐటీఎంఎస్ (ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)ల ద్వారా నిఘా పెంచారు. ఐటీఎంఎస్ ద్వారా ఈ చలానాలను నమోదు చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు లేరని గీత దాటితే జరిమానాలు పండుతున్నాయి. నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు ఈ ఐటీఎంఎస్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మార్చి 1 నుంచి అమల్లోకి రాగా.. ముందే అధికారులు ప్రకటనలు కూడా ఇచ్చారు. ఐటీఎంఎస్ విధానం ఉందని చాలామందికి తెలియలేదు.. దీంతో కెమెరాలకు అడ్డంగా దొరికిపోతున్నారు.విజయవాడలో ట్రాఫిక్ పెరిగిపోయింది.. పోలీసు సిబ్బంది కూడాసరిపడా లేరు. అయినా సరే మొన్నటి వరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. అయితే పోలీసులు లేనిచోట్ల కొందరు వాహనదారులు రెడ్ సిగ్నల్ పడినా ఆగకుండా వెళ్లిపోతున్నారు. ఇలా వెళ్లడంతో మిగిలిన వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. నిబంధనల్ని పాటించనివారిని కట్టడి చేసేందుకుఐటీఎంఎస్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు ట్రాఫిక్ పోలీసులు. విజయవాడలోని ఆరు కూడళ్లలో ప్రయోగాత్మకంగా వీటిని ఏర్పాటు చేయగా.. మరో 10 చోట్ల కూడా తీసుకురావాలని భావిస్తున్నారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని.. చలనాలు కొని తెచ్చుకోవద్దంటున్నారు పోలీసులు.రెడ్ సిగ్నల్ పడిన తర్వాత వెళితే జరిమానా పడుతుందన్నారు. ట్రాఫిక్ పోలీసులు లేరని ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వెళితే కెమెరాకు దొరికిపోతారంటున్నారు. ట్రాఫిక్ పోలీసులు రెడ్ సిగ్నల్ జంప్, హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఆటోడ్రైవర్‌కు యూనిఫాం లేకపోవడం, వన్ వే నిబంధన ఉల్లంఘన, ఓవర్‌లోడ్ వంటి అంశాలను గమనిస్తున్నారు. మార్చి 6 నుంచి ఈ ఐటీఎంఎస్ చలానాల విధింపును అమలు చేస్తున్నారు. విజయవాడలో వారం రోజుల్లో 211 మంది ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించడంతో జరిమానా విదించారు. ఏ ఉల్లంఘనకైనా రూ.1000లు కట్టాల్సిందే.. ఒకవేళ ట్రాఫిక్ ఉల్లంఘన అత్యంత తీవ్రమైనదైతే.. కొత్త మోటారు వాహనాల చట్టం ప్రకారం రూ.10వేల వరకు జరిమానా విధించే అవకాశం కూడా ఉంటుందని హెచ్చరించారు పోలీసులు. వాహనదారులు ఈ విషయాలను గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పది నెలలైనా ఇంతేనా

## తమ్ముళ్లలో పెరుగుతున్న అసహనం

గుంటూరు మార్చి 21,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటుతుంది. అయితే ఇప్పటికే క్యాడర్ లో ఒకరకమైన అహసనం కనపడుతుంది. తమకు ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కించడమేంటని క్యాడర్ సూటిగానే ప్రశ్నిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలతో కొందరు కుమ్మక్కై వెనకాడుతున్నారని కూడా తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తమపై గత ప్రభుత్వంలో తప్పుడు కేసులు నమోదు చేసిన వారిపై ఇప్పటి వరకూ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని సోషల్ మీడియా వేదికగా తెలుగు తమ్ముళ్లు సూటిగానే ప్రశ్నిస్తున్నారు. అయితే చట్ట ప్రకారమే చర్యలకు దిగుతామని చంద్రబాబు పదే పదే చెబుతున్నా తమ్ముళ్ళు మాత్రం తొందరపడుతున్నారన్న టాక్ వినపడుతుంది. ఇదిలా ఉండగానే ఎమ్మెల్యేలు కూడా అసహనం వ్యక్తం చేస్తుండటం పార్టీని ఇరకాటంలోకి నెట్టేసింది. తాజాగా గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీ వేదికగా చేసిన కామెంట్స్ పార్టీలో కాక రేపుతున్నాయి. యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యలను పార్టీ అగ్ర నాయకత్వం సీరియస్ గా తీసుకుంది. ఏదైనా ఉంటే ఇటువంటి విషయాలు అంతర్గతంగా మాట్లాడాలి తప్పించి ఇలా అసెంబ్లీలో మాట్లాడటేమేంటని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అసెంబ్లీలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అయ్యామన్న ఆనందం లేదని, తమ పనులు ఒక్కటి కూడా జరగడం లేదని, ఎందుకు ఎన్నికయ్యామో కూడా అర్థం కావడం లేదని వెంకట్రావు చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. యార్లగడ్డ వెంకట్రావు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కృష్ణా జిల్లా డీసీసీబీ బ్యాంకు ఛైర్మన్ గా పనిచేశారు. ఆ సమయంలో అనేక సంస్కరణలను చేపట్టారు. అయితే ఆయన తర్వాత వైసీపీకి రాజీనామా చేసి యార్లగడ్డ వెంకట్రావు టీడీపీలో చేరిపోయారు. వెంకట్రావు రాజీనామా చేసిన తర్వాత బ్యాంకులో అనేక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలున్నాయి. పెద్దయెత్తున అవినీతి జరిగిందని యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి రావడంతో వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. కానీ కొన్ని నెలలు గడుస్తున్నా అధికారులు డీసీసీబీలో జరిగిన అవకతవకలపై విచారణ జరపకపోవడంపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ఉన్నతాధికారుల తప్పిదమా? లేక అగ్రనేతల నిర్లక్ష్యమా? అన్నది తేలకుండా ఉంది. .. ఇది ఒక యార్లగడ్డ వెంకట్రావు మాత్రమే కాదు టీడీపీలో ఉండి గత ప్రభుత్వంలో కేసులు నమోదు చేయించుకుని, జైలుకు వెళ్లి వచ్చిన వారు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. చట్టం పేరుతో కాలయాపన చేస్తూ పోతుంటే క్యాడర్ లో తాము పలచన అవ్వక తప్పదని వారు చెబుతున్నారు. రాయలసీమలోని కొందరు ఎమ్మెల్యేలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మరికొందరు ఎమ్మెల్యేలు కూడా మంత్రుల వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. అయితే తొందరపడవద్దని వరసగా వేధించిన వైసీపీ నేతలపై కేసులు నమోదు చేస్తామని బుజ్జగించి పంపుతున్నారు. దీంతో టీడీపీలో ఇటు క్యాడర్ తో పాటు అటు ఎమ్మెల్యేలు కూడా పెల్లుబుకుతున్న ఆగ్రహంపై నీళ్లు చల్లాల్సిన అవసరం అధినాయకత్వంపై ఉంది.

# విద్యార్థులు క్రమశిక్షణ తో మెలగాలి.. బండారి

-:విద్యార్థులకు పలక..పెన్ను. పెన్సిల్ పంపిణీ

-: నారా దేవాన్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు

నందికొట్కూరు,: గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ ,విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని నందికొట్కూరు నందమూరి బాలకృష్ణ సేవా సమితి అధ్యక్షులు బండారు శ్రీను అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (పడమర )లో 40 మంది విద్యార్థిని, విద్యార్థులకు నియోజకవర్గ టీడీపీ నాయకురాలు మంద్రా ఉమా దేవి, టీడీపీ నాయకులు బండి జయరాజు సహాయ సహకారాలతో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా నందమూరి బాలకృష్ణ సేవా సమితి అధ్యక్షులు బండారు శ్రీను, టీడీపీ నాయకులు లోకానంద రెడ్డి ఆధ్వర్యంలో పలకలు, పెన్నులు, పెన్సిల్ లు,పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చక్కటి క్రమశిక్షణ తో మెలగాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు జెరిన ఉ సెన్, విద్యార్థులకు సేవా చేసిన నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ ను అభినందించారు, ఈ కార్యక్రమం లో బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు మాసూం భాష, ప్రభాకర్,అర్లపాడు బాషా, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రావెల్స్ బస్సు ఢీకొని ఏఆర్ జవాన్ మృతి

కడప ,దువ్వూరు మండలం ఇడమడక చెక్పోస్ట్ వద్ద తెల్లవారుజామున కానిస్టేబుల్ ను కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఘటనలో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ బండి నారాయణకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కోసం స్థానిక చాగలమర్రి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. నారాయణకు భార్య ఇద్దరు కుమార్తెలున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# వైసీపీలో కలకలం



విజయవాడ, మార్చి 21,ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ సమావేశాలను వైఎస్ఆర్‌సీపీ బహిష్కరించింది అనేది అందరికీ తెలిసిన విషయం. అయితే ఏడుగురు ఎమ్మెల్యేలు మాత్రం రహస్యంగా వచ్చి హాజరైనట్లుగా రిజిస్టర్ లో సంతకాలు చేసి వెళ్లారు. మొత్తంగా ఉన్నకొండు మంది ఎమ్మెల్యేల్లో జగన్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రం సంతకాలు చేయలేదు. అసెంబ్లీ చివరి రోజున ఈ విషయం స్పీకర్ అయ్యన్న పాత్రుడు దృష్టికి వచ్చింది. ఆయన సభలో ప్రకటించారు వైసీపీ ఎమ్మెల్యేలు దొంగల్లా వచ్చి రిజిస్టర్ లో సంతకాలు పెట్టి కోవాల్సిన అవసరం ఏముదంని ప్రశ్నించారు. ఆయన బయట పెట్టడంతో ఆ ఎమ్మెల్యేలు ఎవరో తెలిసిపోయింది. స్కూలు, ఆఫీసుల్లో విద్యార్థులు, ఉద్యోగులు పంచ్ కొట్టి బయటకు వెళ్లిపోయినట్లుగా ఈ ఎమ్మెల్యేల వ్యవహారం ఉండటంతో ఎమ్మెల్యేల్లోనే కాదు..రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. అసెంబ్లీకి వెళ్లకూడదని అనుకున్నప్పుడు వెళ్లకుండా ఉండాలి కానీ రహస్యంగా సంతకాలు పెట్టాల్సిన అవసరం ఏమిటన్నది చర్చనీయాంశం అయింది. అసెంబ్లీకి హాజరు కాకపోతే అనర్హతా వేటు పడుతుందని స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదే పదే చెబుతున్నారు. అందుకే వారు గవర్నర్ ప్రసంగం రోజున హాజరై కొంత సేపు ఉండి వెళ్లిపోయారు. అయితే తర్వాత ఆ రోజు వర్కింగ్ డే కాదని అసెంబ్లీ వర్గాలు చెప్పాయి. దాంతో మరో రోజు హాజరు కావాల్సిన అవసరం పడింది. అలా హాజరు కాకుండా.. ఎప్పుడు వచ్చారో కానీ.. నేరుగా అసెంబ్లీకి వచ్చి రిజిస్టర్ లో సంతకాలు పెట్టి వెళ్లిపోయారు. ఒక్క నిమిషం కూడా సభలోకి రాలేదు. ఈ సంతకాలు చెల్లుతాయా లేదా అన్నది స్పీకర్ రూలింగ్ ను బట్టి ఉంటుంది. చెల్లుబాటు అంశంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎలాంటి ప్రకటన చేయలేదు.

## దొంగ సంతకాలపై చర్చ

అదే సమయంలో అసెంబ్లీకీ హాజరైనప్పుడు ప్రత్యేకంగా జీతభత్యాలు వస్తాయి. వాటి కోసం సంతకాలు చేసి ఉంటారని అంటున్నారు. ఎమ్మెల్యేలకు జీతభత్యాలు లక్షల్లోనే ఉంటాయి. అసెంబ్లీకి హాజరు కాని కారణంగా వాటిని ఆపేస్తే.. సమస్యలు వస్తాయని వచ్చి సంతకాలు పెట్టి ఉంటారని భావిస్తున్నారు. ప్రజలు ఓట్లు వేసి పంపించింది..అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలు చర్చించడానికి. అయితే ఎమ్మెల్యేలు జగన్ కు ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న కారణంగా అసెంబ్లీకి వెళ్లడం లేదు. జగన్ కు ప్రతిపక్ష హోదా ఇస్తేనే వెళ్తామంటున్నారు. వైసీపీకి ఉన్న పదకొండు మంది ఎమ్మెల్యేలలో చాలా మంది కొత్త ఎమ్మెల్యేలు. అసెంబ్లీకి హాజరై అధ్యక్ష అని ప్రసంగించాలని అనుకుంటున్నారు. కానీ అధినేత అంగీకరించకపోవడంతో అసెంబ్లీకి వెళ్లలేకపోతున్నారు.

దొంగ సంతకాలపై వైసీపీ సైలెన్స్

అసెంబ్లీలో వైసీపీ సభ్యులు దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టి సభలోకి రాకుండా పారిపోతున్నారంటూ సాక్షాత్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చాలా పెద్ద కామెంట్ చేశారు. సహజంగా ఇలాంటి కామెంట్లపై వెంటనే వైసీపీ నుంచి రియాక్షన్ రావాలి. సభకు వస్తున్నామనో, లేక రాలేకపోతున్నామనో, అసలు తాము సంతకాలు పెట్టలేదనో, లేక తమ పేరుతో ఇంకెవరైనా పెడుతున్నారనో అనాలి. కానీ ఇంత వరకు వైసీపీ నుంచి సౌండ్ లేదు. అంటే దొంగ సంతకాలు నిజమేనని ఆ పార్టీ ఒప్పుకున్నట్లైందని టీడీపీ ఎద్దేవా చేస్తోంది. ఆఖరికి ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న నేతలు కూడా ఇంత చీప్ గా ప్రవర్తిస్తారా అంటూ కౌంటర్లిస్తున్నారు.వైసీపీ వాళ్లు జగన్ ని సింగిల్ సింహంతో పోలుస్తుంటారు. ప్రతి ఎన్నికల్లోనూ ఎవరితో పొత్తు పెట్టుకోకుండా జగన్ సింగిల్ గా బరిలో దిగుతారనేది వారి మాటల సారాంశం. ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలు కూడా జగన్ ని ఒంటరి చేశారంటూ టీడీపీ ఓ రేంజ్ లో కౌంటర్లివ్వడం విశేషం. ఎమ్మెల్యేలుగా తమపై అనర్హత వేటు పడుతుందేమోననే భయంతో కొంతమంది అసెంబ్లీ రిజిస్టర్ లో సంతకాలు పెడుతున్నారు. అయితే సభకు మాత్రం రావడం లేదు. ఇది జగన్ తీర్మానానికి విరుద్ధం. తనను ప్రతిపక్షనేతగా గుర్తిస్తేనే సభకు వస్తామని భీష్మించుకు కూర్చున్నారాయన. అయితే వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం ఆయన శపథం పట్టించుకోకుండా తమ సీట్లు కాపాడుకోవడం కోసం పాకులాడటం విశేషం.జగన్ కి ప్రతిపక్ష నేత హోదా కావాలి, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు మాత్రం తమ పదవులు మిగలాలి. ఈ క్రమంలో స్పష్టంగా అక్కడ సంఘర్షణ మొదలైంది. ఒకవేళ జగన్ పై అనర్హత వేటు పడినా.. ఆయన మాత్రం తన సీటులో గెలిచే అవకాశాలు ఎక్కువ. అదే సమయంలో మిగతా వైసీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే.. ఆయా ప్రాంతాల్లో వారు గెలవాలంటే కత్తిమీద సాము చేయాలి. ఆర్థికంగా బాగా చితికిపోతారనేది వేరే విషయం. దీంతో వారంతా సేఫ్ గేమ్ ఆడుతున్నారు. అసెంబ్లీకి వచ్చి సంతకాలు పెట్టిపోతున్నారు. అయితే ఇక్కడ సంతకాలపై వైసీపీ పూర్తిగా కార్నర్ అయిపోయింది. తమ సభ్యులు అసెంబ్లీకి వస్తున్నారనే విషయంపై కనీసం స్పందించడానికి కూడా ఆ పార్టీ తరపున ఎవరూ ముందుకు రాకపోవడం విశేషం. ఈ విషయంలో వైసీపీ, ఆ పార్టీ అనుకూల మీడియా తేలు కుట్టిన దొంగలా మారింది. కనీసం దానిపై స్పందించేంత సాహసం కూడా వైసీపీ నేతలెవరూ చేయట్లేదు. జగన్ పేరెత్తితేనే అంతెత్తున ఎగిరిపడే సోషల్ మీడియా మేధావులు కూడా ఈ దొంగసంతకాలను కవర్ చేయలేక కష్టపడుతున్నారు. ఇప్పటి వరకూ వైసీపీ స్పందించలేదంటే దానర్థం దొంగ సంతకాలు నిజమనే. దీంతో ఆ పార్టీ పరువు పూర్తిగా మంటగలిసిందని అంటున్నారు. అయితే ఇక్కడ యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాత్రం స్పందించారు. ఇక్కడ కూడా ఆయన బహుజన ఎమ్మెల్యేలను దొంగలన్నారంటూ టాపిక్ ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం విశేషం. ఆయన రెస్పాన్స్ ని మాత్రం వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేసుకుంటోంది కానీ, పార్టీ తరపున ఎవ్వరూ మాట్లాడే సాహసం చేయడం లేదు.

# మూడున్నర కోట్ల జనాభా...

## నాలుగున్నర కోట్ల మొబైల్ ఫోన్లు



హైదరాబాద్, మార్చి 22, తెలంగాణలో జనాభా కంటే మొబైల్ ఫోన్ల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇది ఆధునిక టెక్నాలజీ వినియోగం, రాష్ట్రంలోని కనెక్టివిటీ స్థాయిని సూచిస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా సుమారు 3.50 కోట్లు (35 మిలియన్లు)గా ఉంది. అయితే, 2025 నాటికి ఈ సంఖ్య కొంత పెరిగి 3.77 కోట్లు లేదా అంతకంటే ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేయవచ్చు, ఎందుకంటే రాష్ట్ర జనాభా దశాబ్ద వృద్ధి రేటు (2001?2011) 13.58%గా ఉంది. మొబైల్ ఫోన్ సంఖ్యల విషయానికొస్తే, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా తాజా డేటా ప్రకారం, తెలంగాణలో యాక్టివ్ మొబైల్ కనెక్షన్ల సంఖ్య జనాభా కంటే ఎక్కువగా ఉ ంది. 2023 సెప్టెంబర్ నాటికి తెలంగాణలో 4.5 కోట్లకు పైగా మొబైల్ సబ్‌స్క్రిప్షన్లు ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఇది జనాభా కంటే సుమారు 20?25% ఎక్కువ.బహుళ సిమ్ వినియోగం: చాలా మంది వ్యక్తులు ఒకటి కంటే ఎక్కువ సిమ్ కార్డులను ఉపయోగిస్తారు ఒకటి వ్యక్తిగత వినియోగం కోసం, మరొకటి వ్యాపారం లేదా ఇంటర్నెట్ కోసం. ఇది మొబైల్ కనెక్షన్ల సంఖ్యను పెంచుతుంది.ఇంటర్నెట్ వ్యాప్తి: తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో, ఇంటర్నెట్ వినియోగం చాలా ఎక్కువ. దీని కోసం చాలా మంది డేటా సిమ్‌లను అదనంగా కొనుగోలు చేస్తారు.వ్యాపార కనెక్షన్లు: ఐటీ హబ్‌గా ఉన్న హైదరాబాద్‌లో వ్యాపార సంస్థలు, కంపెనీలు ఉ ద్యోగుల కోసం బహుళ కనెక్షన్లను నిర్వహిస్తాయి.పిల్లలు, వృద్ధులు: జనాభాలో కొంత శాతం (పిల్లలు, వృద్ధులు) ఫోన్లను ఉపయోగించకపోయినా, కనెక్షన్ల సంఖ్య వారిని కూడా మించిపోతుంది.5 కోట్లకు చేరే అవకాశం..ఈ ట్రెండ్ కొనసాగితే, తెలంగాణలో మొబైల్ కనెక్షన్ల సంఖ్య 5 కోట్లకు చేరవచ్చు, అదే సమయంలో జనాభా 4 కోట్ల లోపే ఉండవచ్చు. ఇది జనాభా కంటే ఫోన్ సంఖ్యలు ఎక్కువగా ఉన్నాయనే వాస్తవాన్ని బలపరుస్తుంది. ఈ ధోరణి భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా కనిపిస్తుంది, కానీ తెలంగాణలో ఐటీ రంగం మరియు అధిక అక్షరాస్యత (66.46% ? 2011, ఇప్పుడు మరింత పెరిగి ఉండవచ్చు) దీనిని మరింత ప్రోత్సహిస్తున్నాయి.

# ఇక ఇమ్మిగ్రేషన్స్ నిబంధనలు కఠినం

హైదరాబాద్, మార్చి 22, సదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే 38 వేల మంది అక్రమ వలసదారులను వారి దేశాలకు పంపించారు. మరికొందరిని అరెస్టు చేసి జూల్లో పెట్టారు. ఇక ఇమ్మిగ్రేషన్స్ నిబంధనలు కఠినం చేశారు. తాజాగా వీసా జారీలో సవరణలు చేశారు. సరికొత్త వ్యవస్థను తీసుకురావాలని నిర్ణయించారు. ఫారిన్ లేబర్ యాక్సెస్ గేట్వే వ్యవస్థలో ఐదేళ్ల కంటే పాత రికార్డులు, దరఖాస్తులను మార్చి 20 నుంచి తొలగించనున్నారు. దీంతో హెచ్?1బీ వీసా ప్రోగ్రామ్లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయితాజా ఆదేశాల ప్రకారం, మార్చి 20 నుంచి ఐదేళ్ల కంటే పాత రికార్డులను సిస్టమ్ నుంచి తొలగిస్తారు. ఉదాహరణకు, 2020 మార్చి 22న ఒక దరఖాస్తుపై తుది నిర్ణయం వెలువడి ఉంటే, 2025 మార్చి 22న ఆ రికార్డు తొలగించబడుతుంది. ఉద్యోగులకు సంబంధించి ఐదేళ్ల కంటే పాత వీసా రికార్డులను మార్చి 19లోగా డౌన్‌లోడ్‌చేసుకోవాలని సంస్థలకు సూచించారు. లేకపోతే ఆ రికార్డులు కోల్పోయే ప్రమాదం ఉ ందని హెచ్చరించారు. హెచ్?1బీతో పాటు తాత్కాలిక మరియు శాశ్వత లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తులపై ఈ తొలగింపు ప్రభావం చూపనుంది. ఆఫీస్ ఆఫ్ ఫారిన్ లేబర్ సర్టిఫికేషన్ ఈ మార్పులకు సంబంధించి నోటీసులు జారీ చేసింది.ఇక వీసా కోసం త్వరలో యూఎస్ ఇమ్మిగ్రేషన్‌విభాగం కొత్త దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించనుంది. ఈ నిర్ణయం దరఖాస్తుదారులకు పారదర్శక సేవలు అందించేందుకేనని ట్రంప్ ప్రభుత్వం తెలిపింది. అందుకే పాత రికార్డులను తొలగిస్తున్నామని వివరించింది. 2025 నుంచి హెచ్?1బీ వీసా జారీలో కొత్త విధానం అమలులోకి రానుంది. ఇకపై ఒక లబ్ధిదారు బహుళ దరఖాస్తులు సమర్పించినా, అవి ఒకే అప్లికేషన్‌గా పరిగణించబడతాయి. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు 'కేంద్రీకృత?ఎంపిక ప్రక్రియ'ని అమలు చేస్తున్నట్లు యూఎస్ పౌరసత్వ, వలస సేవల విభాగం పేర్కొంది. కొన్ని సంస్థలు బహుళ రిజిస్ట్రేషన్ల ద్వారా లాటరీ విధానంలో అనుచిత లాభాలు పొందుతున్నాయని, దీన్ని అరికట్టేందుకు ఈ నిబంధనలు తీసుకొచ్చామని వెల్లడించింది.

# ముగింపు దిశగా యుద్ధం

మాస్కో, మార్చి 22, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌భారీ మెజారిటీతో విజయం సాధించారు. జనవరి 20న అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లో అడుగు పెట్టారు. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి హామీలు నెరవేర్చడంపై దృష్టి పెట్టారు. వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ, కానిస్టిట్యూషనల్ ఆర్డర్స్ జారీ చేస్తున్నారు. మరోవైపు యుద్ధాలు ఆపేందుకు ఇటు రష్యా, ఉక్రెయిన్, అటు ఇజ్రాయెల్‌తో చర్చలు జరిపారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం చేయించారు. ఇప్పుడు రష్యా?ఉక్రెయిన్ యుద్ధం పూర్తిగా ఆపే ప్రయత్నంలో సక్సెస్ అయినట్లు కనిపిస్తోంది. వాషింగ్టన్ నుంచి వెలువడిన వార్తల ప్రకారం, ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని శాంతియుతంగా ముగించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అంగీకరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సుమారు రెండు గంటల ఫోన్ సంభాషణ తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్ హౌస్ తెలిపింది. ఈ సందర్భంగా ఇరు నేతలు శాశ్వత శాంతి స్థాపనతో యుద్ధానికి ముగింపు పలకాలని సంకల్పించారు. అమెరికా, రష్యా మధ్య సంబంధాలు మెరుగుపడాలని, ద్వైపాక్షిక సహకారం అవసరమని వారు ఒకరికొకరు వ్యక్తం చేశారు.రష్యా?ఉక్రెయిన్ యుద్ధం రెండు దేశాలకు తీవ్ర నష్టాలు మిగిల్చింది. అనేక ప్రాణాలు కోల్పోవడంతో పాటు భారీ నిధులు ఖర్చయ్యాయి. ఈ నిధులను ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తే ఎంతో అభివృద్ధి సాధ్యమయ్యేదని వైట్‌హౌస్ అభిప్రాయపడింది. భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు తలెత్తకుండా సామరస్యపూర్వక పరిష్కారాలతో ఈ యుద్ధాన్ని ఇప్పుడే ముగించాలని పేర్కొంది. యుద్ధ విరమణకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రంప్, పుతిన్ చర్చించారు. ముఖ్యంగా ఇంధన వనరులు, మౌలిక సదుపాయాలపై దాడులను ఆపడం, నల్ల సముద్రంలో కాల్పులను నియంత్రించడం వంటి అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సాంకేతిక సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని ట్రంప్ సూచించారు.ఇజ్రాయెల్ అంశం కూడా..ట్రంప్?పుతిన్ సంభాషణల్లో ఇజ్రాయెల్ అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఇరాన్ ఇజ్రాయెల్‌ను నాశనం చేసే స్థితిలో ఉండకూడదని ఇరు నేతలు అంగీకరించారు. అలాగే, వ్యూహాత్మక ఆయుధాల విస్తరణను నియంత్రించాలని చర్చించారు.పుతిన్ షరతు..అయితే, ఈ శాంతి ప్రక్రియకు పుతిన్ ఒక షరతు విధించారు. ఉక్రెయిన్‌కు విదేశీ సైనిక సాయం, నిఘా సమాచారం అందించడాన్ని పూర్తిగా నిలిపివేయాలని క్రెమ్లిన్ పేర్కొంది. ఈ షరతు ద్వారా వివాదం మరింత తీవ్రతరం కాకుండా రాజకీయ, దౌత్య మార్గాల్లో పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించింది. ట్రంప్ ఈ శాంతి కృషిని స్వాగతించినట్లు క్రెమ్లిన్ అభినందించింది. ఈ చర్చలు రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలికే దిశగా ఒక అడుగుగా భావిస్తున్నారు.

# దేశంలో భారీగా పెరుగుతున్న కోటీశ్వరులు

ముంబై, మార్చి 22, (న్యూస్ పల్స్)ఇప్పటి వరకు, మన దేశంలో 9 కోట్లకు పైగా ప్రజలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి (ఈజ25) ఆదాయ పన్ను రిటర్న్‌లుసమర్పించారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' విడుదల చేసిన తాజా డేటా ప్రకారం, నమోదిత ఆదాయపన్ను చెల్లింపుదార్లలో కేవలం 65 శాతం మంది మాత్రమే రిటర్న్‌లు దాఖలు చేశారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' రిపోర్ట్ ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25) మార్చి 16, 2025 వరకు దాఖలైన ఐటీఆర్‌లలో, దాదాపు ఐదు లక్షలకు మంది పన్ను చెల్లింపుదారులు రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్నట్లు ప్రకటించారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, 4.69 లక్షల మంది వార్షిక ఆదాయం రూ. 1 కోటి దాటింది. అంటే, భారతదేశంలో ప్రస్తుతం ఉన్న కోటీశ్వరుల సంఖ్య 4.69 లక్షలు. ప్రస్తుతం, భారతదేశ జనాభా దాదాపు 144 కోట్లు. వీరిలో.. దాదాపు 14 కోట్ల మంది రిజిస్టర్డ్ టాక్స్‌పేయర్స్ ఉన్నారు. అంటే, మొత్తం జనాభాలో రిజిస్టర్డ్ టాక్స్‌పేయర్స్ సంఖ్య 10 శాతం కన్నా తక్కువే. ఈ లెక్క ఇక్కడితోనే అయిపోలేదు. ఈ 14 కోట్ల రిజిస్టర్డ్ టాక్స్ పేయర్స్‌లో కూడా, రూ. 1 కోటి ఆదాయం దాటిన వాళ్లు (కోటీశ్వరులు) 5 లక్షల మంది కూడా లేరు. ఇది ఆశ్చర్యపరిచే విషయమే. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' సమాచారం ప్రకారం.. 3.89 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు రూ. 1 కోటి నుంచి రూ. 5 కోట్ల మధ్య వార్షిక ఆదాయాన్ని ప్రకటించారు. 36,274 మంది టాక్స్ పేయర్లు రూ. 5 కోట్ల నుంచి రూ. 10 కోట్ల మధ్య వార్షిక ఆదాయం ఉ న్నట్లు నివేదించారు. 43,004 మంది రూ. 10 కోట్లకు పైగా వార్షిక ఆదాయం ఉన్నట్లు వెల్లడించారు. దీంతో, ఈ ఆర్థిక సంవత్సరంలో అధిక ఆదాయంగల పన్ను చెల్లింపుదారుల సంఖ్య (రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వాళ్లు) 4,68,658కి చేరుకుంది. ఆలస్య రుసుముతో కలిపి ఆదాయ పన్ను రిటర్నులను దాఖలు చేయడానికి చివరి తేదీ మార్చి 31, 2025. ఈ గడువుకు ఇంకా కొన్ని రోజుల సమయం ఉంది కాబట్టి, ఈ గణాంకాలు పెరుగుతాయని భావిస్తున్నారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' లెక్కల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 9.11 కోట్లకు పైగా ప్రజలు ఐటీఆర్‌లు దాఖలు చేశారు. భారతదేశంలో మొత్తం నమోదిత పన్ను చెల్లింపుదారుల సంఖ్య 13.96 కోట్లు. అంటే దాదాపు 65 శాతం మంది మాత్రమే రిటర్న్‌లను దాఖలు చేశారని అర్థం. ఐటీఆర్ ఫైల్ చేసిన వాళ్లలో దాదాపు 8.56 కోట్ల మంది ఆ రిటర్న్‌లను ఈ-వెరిఫై చేశారు. ఆదాయ పన్ను విభాగం ఇప్పటి వరకు రూ. 3.92 లక్షల కోట్లను రిఫండ్ చేసింది.మహారాష్ట్రలో అత్యధికంగా 1.38 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లో 90.68 లక్షల రిటర్న్‌లు దాఖలు కాగా, గుజరాత్‌లో 87.90 లక్షల రిటర్న్‌లు దాఖలయ్యాయి. ఢిల్లీలో 44.45 లక్షల మంది ఐటీఆర్‌లు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో 30.76 లక్షల మంది, పంజాబ్‌లో 43.79 లక్షల రిటర్న్‌లు దాఖలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 16, 2025 మధ్యకాలంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు గత ఆర్థిక సంవత్సరం (ఈజ24) ఇదే కాలంతో పోలిస్తే 16.2 శాతం పెరిగి రూ. 25.86 లక్షల కోట్లకు చేరుకున్నాయని ఆదాయ పన్ను విభాగం గతంలో ప్రకటించింది.

# 165 లక్షల కోట్లకు చేరుకున్న అప్పులు

హైదరాబాద్, మార్చి 21, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అప్పులు ఒక ముఖ్యమైన అంశంగా ఉన్నాయి. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌తో కలిపి ఉన్న అప్పుల్లో తెలంగాణ వాటా రూ. 1.52 లక్షల కోట్లుగా నిర్ణయించబడింది. అప్పటి నుంచి వివిధ ప్రభుత్వాలు అభివద్ధి పనులు, సంక్షేమ పథకాల కోసం అప్పులు తీసుకుంటూ వచ్చాయి. 2023?24 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి సుమారు రూ. 15 లక్షల కోట్లుగా ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాలు సూచిస్తున్నాయి. అయితే, అప్పుల స్థాయి గురించి ఖచ్చితమైన సమాచారం రాష్ట్ర బడ్జెట్ ప్రకటనలు, కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదికల ద్వారా తెలుస్తుంది. 2025?26 బడ్జెట్‌లో తెలంగాణ మొత్తం వ్యయం రూ. 3,04,965 కోట్లుగా ప్రకటించబడింది. ఇందులో అప్పుల గురించి స్పష్టమైన ప్రకటన చేశారు.2026 మార్చి నాటికి తెలంగాణ అప్పులు రూ.5,04,814 కోట్లకు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత 15 నెలల్లో రూ. 1.52 లక్షల కోట్ల అప్పు చేసింది.తెలంగాణ అప్పుల భారం ఒక వివాదాస్పద అంశంగా ఉంది. 2014లో విభజన సమయంలో రూ.1.52 లక్షల కోట్ల అప్పులతో ప్రారంభమైన రాష్ట్రం, 2025 మార్చి నాటికి రూ.5.04 లక్షల కోట్ల అప్పుల స్థాయికి చేరినట్లు చెబుతున్నారు. ఇందులో గత ప్రభుత్వం హయాంలో కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టుల కోసం తీసుకున్న అప్పులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలల్లో రూ. 1.52 లక్షల కోట్లు అప్పుగా తీసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. అయితే, ఈ అప్పుల్లో ఎంత భాగం అభివద్ధికి, ఎంత సంక్షేమ పథకాలకు ఉ పయోగపడిందనేది స్పష్టమైన లెక్కలు లేకుండా చర్చనీయాంశంగా ఉంది.ప్రతి నెలా రూ. 6,500 కోట్లు అప్పులు, జీతాల కోసం ఖర్చు చేయబడుతుందని, మిగిలిన రూ. 12,000 కోట్లు అభివృద్ధి మరియు ఇతర అవసరాలకు వినియోగించబడుతుందని అంచనా. అప్పులు ఎ ఈ?కలో 33?35% ఉ ండవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు, ఇది ఆర్థిక శాస్త్రపరంగా ఆమోదయోగ్యమైన స్థాయిలో ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో ఆదాయ వనరులు పెంచకపోతే భారంగా మారవచ్చు.2025?26 బడ్జెట్‌లో తెలంగాణ మొత్తం వ్యయం రూ.3,04,965 కోట్లుగా ప్రకటించబడింది. ఇందులో ఆరు గ్యారంటీలు (సంక్షేమ పథకాలు), విద్య, వైద్యం, వ్యవసాయం, మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడింది. రాష్ట్రం తన ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి రూ. 1 ట్రిలియన్ (సుమారు రూ. 83 లక్షల కోట్లు) స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. దీనికి ఐటీ, పారిశ్రామిక వద్ధి, మరియు వ్యవసాయ ఆధునీకరణ కీలకం కానున్నాయి.అప్పుల భారం: అప్పులు పెరుగుతున్నప్పటికీ, వాటిని సమర్థవంతంగా ఉపయోగించి ఆదాయ వనరులను పెంచడం ఒక సవాలు.సంక్షేమం ఖా టఅభివృద్ధి: సంక్షేమ పథకాలకు భారీగా ఖర్చు చేస్తూ, అభివృద్ధి పనులకు నిధుల కొరత ఏర్పడకుండా సమతుల్యం చేయడం అవసరం.ప్రాంతీయ అసమానతలు: హైదరాబాద్ కేంద్రీకృత ఆర్థిక వృద్ధి ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి మందగించడం ఒక సమస్య.

## అగ్గిపెట్టెలో ఇమిడే చీరకు అబ్బురపడిన మిస్ వరల్డ్ .

సిరిసిల్ల,సిరిసిల్ల నేతన్న ప్రతిభకు మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా అబ్బురపడ్డారు. జిల్లా కేంద్రానికి చెందిన నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన అగ్గిపెట్టెలో ఇమిడే చీరను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు.ఇంత చిన్న అగ్గిపెట్టెలో అమరిన చీరను నేసిన నేతన్నను అభినందించారు. వివరాల్లోకి వెళితే 2025 మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం 2024 మిస్ వరల్డ్ పోటీలలో విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ అందాల భామ క్రిస్టినా హైదరాబాద్ సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కళాకారుల అద్భుత పనితీరును మిస్ వరల్డ్ క్రిష్టినాకు పరిచయం చేశారు. అందులో భాగంగా సిరిసిల్ల నేతన్నల ప్రతిభను ఖండాంతరాలకు వ్యాపింప చేసిన వెల్ది హరిప్రసాద్ తాను నేసిన చేనేతలను మిస్ వరల్డ్ కు చూపించారు. అద్భుత నైపుణ్యంతో నేసిన చేనేత వస్త్రాలను చూసిన మిస్ వరల్డ్ క్రిస్టినా నేతన్న పనితీరుకు మంత్రముగ్ధులయ్యారు.అగ్గిపెట్టెలో ఇమిడి చీరను ప్రత్యేకంగా తన భుజాలపై వేసుకొని ఫోటోలకు ఫోజులిచ్చారు. మిస్ వరల్డ్ సిరిసిల్ల చేనేతలను ప్రశంసించడం పట్ల నేత కళాకారుడు హరి ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నేతన్నల కీర్తిని విశ్వవ్యాప్తం చేసే దిశగా మరిన్ని ఆవిష్కరణలను రూపొందిస్తానని హామీ ఇచ్చారు.

# ఎస్సీ వర్గీకరణతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

## 30 ఏళ్ళ వర్గీకరణ పోరాటానికి దారి చూపిన కాంగ్రెస్

,పెద్దపల్లి ప్రతినిధి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం, 11ఏళ్ళలో తెలంగాణకు బీజేపీ చేసిందేమీలేదని, సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్దత కల్పించి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల పెద్దపల్లి పట్టణం లోని చేకురాయి క్రాస్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా జెండా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాలు చేసిన పోరాటానికి దారిచూపిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ పేరు ప్రఖ్యాతులు గల 4 గురు న్యాయవాదులను నియమించి 7 గురు న్యాయమూర్తుల ధర్మాసనానికి బలమైన వాదనలు వినిపించి 6 గురు న్యాయమూర్తులు వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం తీర్పు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగిందన్నారు. అందరినీ సమన్వయం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగం మేరకు రాష్ట్రంలో షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ద్వారా ఎస్సీలను 3 భాగాలుగా విభజించిన 15 శాతం రిజర్వేషన్లు వాటా తేల్చామని అన్నారు. 1930లో బ్రిటీష్ కాలంలో కుల గణన జరిగిందని, 95 ఏళ్ళ తర్వాత తెలంగాణలో బీసీ కులగణన నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించారని తెలిపారు. బీసీ బిల్లును కేంద్రానికి పంపి పార్లమెంటులో చట్టబద్దత పొందేవరకు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పోరాడాలని కోరారు. పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని హితవు పలికారు. 11 ఏళ్ళ పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమీలేదని విమర్శించారు. ఎన్డీయే పాలనలో దేశం ఆర్థికంగా దివాళ తీసిందని, మోడీ అసమర్థ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. నల్ల చట్టాల పేరుతో రైతులను ఢిల్లీ నడి ఒడ్డున కాల్చి చంపిన బీజేపీకి కాంగ్రెస్ పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1200 కోట్లు సన్నవడ్లకు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజక వర్గ రైతులకు రు.58.62 కోట్లు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించమని తెలిపారు. యువ వికాసం ద్వారా అర్హులైన యువతకు ఉపాధి కోసం సబ్సిడిపై రుణాలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకంగా పాలన చేస్తూ అభివృద్ధి, సంక్షేమం సాధిస్తుంటే బీఆర్ఎస్ నేత కేటీఆర్ కళ్ళు, చెవులు లేని గుడ్డి, చెవిటి వాడిలా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న యాసంగిలో కూడా గింజ కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు నిరంతరం కాల్వల వెంట తిరుగుతున్నామని, పొలాలు ఎండకుండా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తల కృషితోనే పార్టీకి మనుగడ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పునాది అని, యువ వికాసం పథకం ద్వారా అర్హులైన కార్యకర్తలకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వివరించారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, మస్రత్, బూశనవేణ సురేష్ గౌడ్, సందనవేన రాజేందర్, బండారి సునీల్, ఆరె సంతోష్, కడార్ల శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, జాని, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, సుధాకర్ రెడ్డి, నేత్తెట్ల కుమార్, గుజ్జుల కుమార్, ఆరగొండ రాజ్ కుమార్, రవీందర్, పరమేశ్వర్, దాసరి రాజేశం, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 1000 కోట్లతో వరంగల్ కార్పొరేషన్ బడ్జెట్

వరంగల్, మార్చి 21, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) 2025?26 ఆర్థిక సంవత్సరానికి భారీ బడ్జెట్ ను ప్రతిపాదించింది. గతేడాది రూ.650.12 కోట్లతో గ్రేటర్ బడ్జెట్ పెట్టగా.. ఈసారి అంచనాలు భారీగా పెంచేసి రూ.1071.41 కోట్లతో ముసాయిదా బడ్జెట్ ప్రవేశ పెట్టారుఇందులో రూ.337 కోట్ల 38 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.728 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 600 కోట్లు డిపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతాయని అంచనా వేశారు. ఈ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల, వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.బల్దియా సొంత ఆదాయం ద్వారా వచ్చే 337 కోట్ల 38 లక్షల రూపాయలలో 100 కోట్ల రూపాయలు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది జీతభత్యాలు, 29 కోట్ల 92 లక్షల రూపాయలు పారిశుధ్య నిర్వహణకు వినియోగించనున్నారు. మరో 34 కోట్ల 30 లక్షల రూపాయలు విద్యుత్తు చెల్లింపులు, 33 కోట్ల 74 లక్షల రూపాయలు గ్రీన్ బడ్జెట్, 41 కోట్ల 5 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ విభాగానికి కేటాయించారు. 21 కోట్ల 15 లక్షల రూపాయలు సాధారణ నిర్వహణకు, కోటి 40 లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ కోసం, కోటి 50 లక్షల రూపాయలు డిజాస్టర్ రెస్పాన్స్ కొరకు కేటాయించారు.విలీన గ్రామాలు, బలహీనవర్గాలు నివసించే ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.24 కోట్ల 77 లక్షలు, అలాగే ప్రజా సౌకర్యాల కల్పన, పార్కుల అభివృద్ధి, జంతువధ శాలలు, వీధి వ్యాపారులు, వెండింగ్ జోన్లు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు రూ. 10 కోట్ల 40 లక్షలు, వార్డుల వారీగా అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.39 కోట్ల 15 లక్షలు కేటాయించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రూ.187 కోట్ల స్టాంప్ డ్యూటీ ఫండ్స్ ను ముఖ్యమంత్రి మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా ఆ బడ్జెట్ పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రికల్ వర్కర్ల జీతభత్యాలు పెంచడానికి స్లమ్ ఏరియాల అభివృద్ధికి 1/3 బడ్జెట్ కేటాయించేందుకు తోడ్పడిందన్నారు.గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారని, రాష్ట్ర రెండో రాజధానిగా డెవలప్ చేస్తున్నారని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధిలో మనమంతా భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరాన్ని అన్నివిధాలా సుందరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో టెల్ పార్క్ , విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్ట్రోమ్ వాటర్ డ్రైన్, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా వరంగల్ నగరాభివృద్ధికి అందరు సమష్టిగా కృషి చేయాలని కోరారు.గ్రేటర్ వరంగల్ పాలకవర్గం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యం గా ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన 13 విలీన గ్రామాలున్నాయని, వాటిని అభివృద్ధి పరిచేలా నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు

# పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?



ఒక ప్రాకృతిక ఆహారం, దీని వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తేలికైన ఆహారంగా గుర్తించబడుతూ, జీర్ణ వ్యవస్థను శుభ్రపరచడం, శరీరానికి తేమను అందించడం వంటి గుణాలను కలిగి ఉంటుంది. అయితే, కొందరు పొట్లకాయ తిన్న తర్వాత కొన్ని ఆహారాలను తినటం వల్ల అసౌకర్యాలు లేదా ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు పాల ఉత్పత్తులు పొట్లకాయను తిన్న వెంటనే పాలు లేదా పాలతో తయారైన పదార్థాలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు రావచ్చు. పొట్లకాయలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల పాలతో కలిసినప్పుడు అసౌకర్యం కలుగుతుంది. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" సిట్రస్ ఫ్రూట్స్ నిమ్మకాయ, సీతాఫలం, మామిడిపండు వంటి పండ్లు పొట్లకాయ తిన్న వెంటనే తీసుకోవడం మంచిది కాదు. ఈ ఆహారాలు పొట్లకాయ జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించి, అమ్లత్వాన్ని పెంచుతాయి. మాంసం – పెరుగు జీర్ణ సమస్యలతో బాధపడే వారికి పొట్లకాయ తిన్న వెంటనే మాంసం, పెరుగు తినడం ప్రమాదకరమని చెబుతారు. వీటిలో రుచికి ఉపయోగించే మసాలాలు పొట్లకాయలోని తేలికతను తగ్గిస్తాయి. పొట్లకాయ తిన్న తర్వాత మజ్జిగ లేదా అత్యంత పులుపు కలిగిన పదార్థాలు తినడం వల్ల గ్యాస్ సమస్యలు రావచ్చు. దీనివల్ల జీర్ణ వ్యవస్థకు ఇబ్బంది కలుగుతుంది. "హబీణజీతీ జూజీబితివనిబిబ: షుగర్ పేషెంట్స్‌కు ఈ ఫ్రూట్స్ యమ డేంజర్.. తినేముందు ఒక్కసారి ఆలోచించండి.." దుర్భాషలాడారంటూ కొడాలి నానిపై మహిళ ఫిర్యాదు ।బీ జీర్ణ సమస్యలు పొట్లకాయ తిన్న వెంటనే పైపైన గానీ, లోపల గానీ సమతుల్య ఆహారం తీసుకోకపోతే గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొన్ని ఆహారాలను పొట్లకాయతో కలిపి తింటే శరీరంలో రసాయన ప్రక్రియలు సమతుల్యత కోల్పోయి జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. పొట్లకాయ తక్కువ ఉష్ణోగ్రత కలిగిన ఆహారం కాబట్టి, దీని తర్వాత అధిక ఉష్ణోగ్రత కలిగిన ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేయదు. సురక్షితమైన ఆహార సూచనలు పొట్లకాయ తిన్న తర్వాత కొద్దిగా తేలికైన ఆహారం తీసుకోవాలి. పప్పు సారాలు, తక్కువ మసాలా ఉన్న కూరలు తీసుకోవడం ఉత్తమం, పొట్లకాయ తిన్న తర్వాత తక్కువగా నీరు తాగడం మంచిది. కానీ అధిక తేలికపాటి పిండిపదార్థాలు రొటీలు, ఉప్మా వంటి తేలికపాటి ఆహారాలు తినడం వల్ల శరీరానికి మంచి పోషణ దొరుకుతుంది. పొట్లకాయ తిన్న తర్వాత ఏ ఆహారాన్ని తినాలో, ఏది మానుకోవాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలో జీర్ణ ప్రక్రియల సమతుల్యతను ఉంచడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. పై సూచనలు పాటించడం ద్వారా పొట్లకాయ తినడం వల్ల కలిగే పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు

# బియ్యం కడిగిన నీళ్ళు పారబోస్తున్నారా? ఇవి తెలుసుకోండి!

చాలామంది బియ్యం కడిగిన నీళ్లను పారబోస్తూ ఉంటారు. అయితే బియ్యం కడిగిన నీళ్లు పారబోయడం కంటే ఆ నీటిని ఉపయోగించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్లల్లో బోలెడన్ని పోషకాలు ఉంటాయని ముఖ్యంగా బీ విటమిన్, ఈ విటమిన్, ఫాస్ఫరస్, పొటాషియంతో పాటు కొద్దిపాటి గంజి కూడా ఉంటుందని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్ళతో బోలెడు ప్రయోజనాలు బియ్యం కడిగిన నీళ్లను ఉపయోగించడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని, ఇది మన జుట్టుకు కూడా మంచి ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. మన ప్రధాన ఆహారమైన అన్నం వండేందుకు బియ్యాన్ని కడిగినప్పుడు ఆ కడిగిన నీటిని సహజంగా మనం పారబోస్తాము .అయితే అలా పారబోయకుండా ఆ నీటిని మళ్లీ మనం ఉపయోగించుకోవడం వల్ల లాభాలు చేకూరుతాయి. "నిత్యం యవ్వనంగా, అందంగా ఉండాలంటే ఇవి గుప్పెడు తినండి" జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ముఖ్యంగా మన జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ఉపయోగపడతాయి.బియ్యం కడిగిన నీళ్లల్లో ఉండే అమైనో ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజాలు మన జుట్టు సంరక్షణకు ఎంతగానో దోహదం చేస్తాయి. శుభ్రంగా తల స్నానం చేసిన తర్వాత జుట్టు పైన బియ్యం కడిగిన నీళ్లను పోసి మసాజ్ చేసుకుంటే అందులో ఉండే పోషకాలు మన జుట్టు కుదుళ్ళకు అందుతాయి. దీనివల్ల జుట్టు ఊడిపోవడం, చిట్లిపోవడం, సున్నితంగా మారడం వంటి సమస్యలు తగ్గుతాయి. చర్మ ఆరోగ్యం కోసం బియ్యం కడిగిన నీళ్లు అంతేకాదు మన జుట్టు కూడా నిగారింపును సొంతం చేసుకుంటుంది. బియ్యం కడిగిన నీళ్లలో ఇనోసిటాల్, ఫిట్కి ఆసిడ్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మన చర్మాన్ని మృదువుగా మెరిసేలా చేస్తాయి. ముఖ్యంగా చర్మం రక్షించి తేమను ఇచ్చి చర్మం వాపును తగ్గిస్తాయి చర్మానికి



బియ్యం కడిగిన నీళ్లు ఎంతో మంచిది. ఇక బియ్యం కడిగిన నీళ్లను మరిగించి వాటిని తాగితే అవి మన జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి మలబద్ధకాన్ని అజీర్తిని నివారిస్తాయి. బియ్యం కడిగిన నీళ్లతో ఆరోగ్య ప్రయోజనాలిలా బియ్యం కడిగిన నీళ్లలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. ఈ నీటిని మరిగించి తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కాబట్టి బరువు తగ్గడానికి కూడా ఇది దోహదం చేస్తుంది. బియ్యం కడిగిన నీళ్లు గుండె ఆరోగ్యానికి మంచి చేస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి కూడా ఉపయోగపడతాయి. మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తాయి. ఇంతకుముందు అన్నాన్ని వండేటప్పుడు గంజిని వార్చి ఆ గంజిని తాగే వాళ్ళు. గంజిని తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన శక్తి రావడమే కాక ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగేవి.

# అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!

ప్రస్తుతం చాలామంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య హైబీపీ. ప్రపంచంలో సగానికి పైగా జనం హైబీపీతో బాధపడుతున్నారు. మన జీవనశైలి విధానం, విపరీతమైన పని ఒత్తిడి, మన ఆహారపు అలవాట్లు వెరసి చాలామంది హై బీపీ బారిన పడుతున్నారు. హై బీపీ కారణంగా గుండె జబ్బులు, మూత్రపిండాలు దెబ్బ తినడం, పక్షవాతం వంటి అనేక సమస్యలతో ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారు. హై బీపీ ఉన్నవారు జాగ్రత్త ఇక హై బీపీ ని తగ్గించుకొని నార్మల్ గా జీవించాలంటే డాక్టర్లు సూచించిన మందులు వాడడంతో పాటు మన జీవనశైలిని కచ్చితంగా మార్చుకోవాలి. హైబీపీ ని కంట్రోల్ చేసుకోవడానికి మన ఆహారపు అలవాట్ల విషయంలో కూడా జాగ్రత్తలు వహించాలి. మరి హై బీపీ ఉన్నవారు ఆహారం విషయంలో మార్చుకోవాల్సిందేమిటి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" హై బీపీ తగ్గించే ఆహారాలు హై బీపీ తో బాధపడేవారు ఉప్పు, కారాన్ని చాలా తక్కువ తినాలి. మసాలా ఫుడ్ కూడా ఎక్కువ తినకూడదు. హై బీపీ ఉన్నవారు బీపీ కంట్రోల్ లో ఉంచుకోవాలంటే ఆహార నియమాలను తప్పనిసరిగా పాటించాలి. బీపీని కంట్రోల్ చేసేందుకు ఉపయోగపడే కొన్ని ఆహారాలను తినడం ఎంతో మంచిది. పొటాషియం ఎక్కువగా ఉన్న ఆహారాలతో బీపీ కంట్రోల్ ఇక అటువంటి ఆహారాలలో పండ్లు కీలక భూమిక పోషిస్తాయి. అరటి పండ్లు కివి పండ్లు బ్లూబెర్రీ, బత్తాయిలు, కమలాలు, నారింజ పండ్లు, అవకాడో, బీట్రూట్, పాలకూర, వైట్ బీన్స్, వెల్లుల్లి, సాల్మన్ చేప, ఓట్స్ ఇలా అనేక ఆహారాలు మన హైబీపీని నియంత్రించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. పొటాషియం ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకుంటే మన బీపీ కంట్రోల్ లోకి వస్తుంది.



# వేగంగా తింటున్నారా..? జరిగేది ఇదే..!



వేగంగా ఆహారం తినడం అనేది చాలామందిలో కనిపించే అలవాటు. అయితే ఈ అలవాటు శరీరంలో అనేక సమస్యలను కలిగిస్తుంది. వేగంగా తినడం వల్ల కలిగే కొన్ని ప్రధాన సమస్యలు.వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. ఇది మన శరీరాన్ని అనేక రకాలుగా ప్రభావితం చేస్తుంది. వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే ప్రధాన నష్టాలు: వేగంగా తిన్నప్పుడు మనం ఎక్కువగా గాలిని మింగుతాము. ఇది అజీర్తి, గ్యాస్, అధిక ఆమ్లత్వం వంటి సమస్యలకు దారితీస్తుంది. వేగంగా తినడం వల్ల మనం ఎప్పుడు పూర్తిగా తిన్నామో గ్రహించలేము. దీని వల్ల మనం అవసరమైన దానికంటే ఎక్కువగా తింటాము, ఫలితంగా బరువు పెరుగుతాము. వేగంగా తినడం వల్ల మన గుండె రేటు పెరుగుతుంది. " అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!" ఇది గుండె జబ్బులకు దారితీసే అవకాశం ఉంది. వేగంగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది డయాబెటిస్‌కు దారితీసే ప్రమాదాన్ని పెంచుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం గొంతులో ఇరుక్కోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం సరిగ్గా నమిలకుండా ఉంటుంది. దీని వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా లభించవు. వేగంగా తినడం వల్ల కలిగే ఇతర నష్టాలు: మానసిక ఒత్తిడి నిద్రలేమి చర్మ సమస్యలు జుట్టు రాలడం వేగంగా తినకుండా ఉండడానికి చిట్కాలు: ప్రతి నోటికొక ముద్ద మాత్రమే తీసుకోండి.ఆహారాన్ని బాగా నమిలి తినండి.ఆహారం తింటున్నప్పుడు చుట్టూ ఉన్న వారితో మాట్లాడకుండా ఉండండి. ఆహారం తినేటప్పుడు మీరు తినే ప్రతి ముద్దను ఆస్వాదించండి.ఆహారం తినే ముందు మరియు తరువాత నీరు తాగండి.చిన్న చిన్న భోజనాలు చేయండి. "ఊఎటవతీజీఎజీట: ఆ హోటళ్లు, రెస్టారెంట్లలో తింటే.. డైరెక్ట్ గా అక్కడికే..!" ముగింపు: వేగంగా తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే నెమ్మదిగా మరియు ఆనందంగా ఆహారం తినడం అలవాటు చేసుకోవాలి. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే తప్పకుండా వైద్యుడిని సంప్రదించండి.

# గుడ్డు మరియు చికెన్‌లో ఏది బెస్ట్.. పోషకాలు, ఆరోగ్య బెనిఫిట్స్ తెలుసుకోండి

పిల్లల నుంచి పెద్దల వరకు రోజువారీ ఆహారంలో కోడిగుడ్లు, చికెన్ ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఆరోగ్యం కోసం రోజుకో గుడ్డు తీసుకుంటూ, ఆదివారం వస్తే చికెన్ తప్పనిసరిగా ఉండేలా చూసుకునేవారు కోకొల్లలు. ఈ రెండూ కోడికి సంబంధించినవే కాగా ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. మరి వీటిలో ఏది తినడం మంచిదో తెలుసుకుందాం. చికెన్ మరియు గుడ్లలో విటమిన్లు మరియు మినరల్స్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ రెండింటినీ తగినంత పరిమాణంలో తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణను ప్రోత్సహిస్తాయి. బరువు తగ్గడంతో పాటు వెయిట్ నిర్వహణలో సహాయపడతాయి. హృదయారోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. "రాగి సంగటిని నాటు కోడితో కలిపి తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి''



పోషకాహార నిపుణుల ప్రకారం ఈ రెండింటినీ పోల్చి చూస్తే.. 100 గ్రాముల చికెన్‌లో 30 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. అదే ఉడికించిన గుడ్లలో అయితే 12.6 గ్రాములు మాత్రమే ఉంటుంది. చికెన్ మరియు గుడ్డు రెండూ కూడా పూర్తిస్థాయి ప్రొటీన్లు కలిగిన ఆహారపదార్థాలుగా ప్రసిద్ధి చెందాయి. అయినప్పటికీ గుడ్డుతో పోలిస్తే చికెన్ లో వీటి పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటిలో శరీరానికి అవసరమైన 9 అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి ప్రోటీన్ సంశ్లేషణలో సహాయపడతాయి. చికెన్ మరియు గుడ్లు రెండూ కూడా మొక్కల ప్రోటీన్‌ల కంటే మెరుగ్గా జీర్ణమవుతాయి. ప్రతిరోజూ తప్పనిసరిగా తినాల్సిన పోషకాలుగా వీటిని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఇవి కండరాలను నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, హార్మోన్లు మరియు న్యూరోట్రాన్స్‌మిటర్‌లను సృష్టించడంలో సహాయపడతాయి. గుడ్డు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉన్నప్పటికీ చికెన్ జీర్ణం అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది. గుడ్లు 97 శాతం, చికెన్ 94 శాతం చొప్పున డైజెస్ట్ అవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనర్థం చికెన్ కంటే గుడ్లు అమినో యాసిడ్‌లను ఎక్కువగా ఉపయోగించగలవు. చికెన్ తీసుకోవడం ద్వారా ః విటమిన్లు మరియు ఐరన్ వంటి పోషకాలు శరీరానికి సమృద్ధిగా అందుతాయి. ఇక గుడ్లు కేవలం ప్రోటీన్స్ మాత్రమే కాకుండా ః12 మరియు కోలిన్ వంటి ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలకు నిలయం. రెండూ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు గుడ్లు దురం పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఎలుకల బెడదను తగ్గించే మొక్కలు.. ఇవి ఇంట్లో పెంచుకుంటే?


ఎలుకలు మన నివాసాలలో , పంటలలో కీటకాలు, వ్యాధులను వ్యాప్తిచేస్తాయి. దీని వల్ల మన ఆరోగ్యాన్ని, ఆస్తికి హాని కలిగిస్తాయి. ఎలుకలను నివారించడానికి మార్కెట్లో సులభంగా దొరికే రసాయనాలను ఉపయోగించడం సాధారణమైనదే. కానీ అవి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ హానికరం. అందుకే సహజ పద్ధతులు, ముఖ్యంగా కొన్ని వాసనలతో ఎలుకలను ఆకర్షించకుండా, తరిమి కొట్టే మొక్కలను ఉపయోగించడం ఉత్తమమైన పద్ధతి. 1. పుదీనాపుదీనా వాసన ఎలుకలకు అసహ్యంగా ఉంటుంది. పుదీనాలో ఉండే వాసన ఎలుకలను తట్టుకోలేరు. ఈ మొక్కలను ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంచడం లేదా పుదీనా ఆకులను ఎక్కడ ఎలుకలు ఎక్కువగా కనిపిస్తాయో ఆ ప్రదేశంలో ఉంచడం ద్వారా ఎలుకలను తరిమి పెట్టవచ్చు. అలాగే, పుదీనా నూనెను కూడా నీటిలో కలిపి స్ప్రే చేయడం ద్వారా వాసనను కొనసాగించవచ్చు."పేరు గొప్ప ఊరు దిబ్బ..2. లావెండర్‌లావెండర్‌కున్న సువాసన ఎలుకలకు అస్సలు నచ్చదు. ఇంట్లో లావెండర్ మొక్కలను పెంచితే ఎలుకల సమస్య నుంచి బయటపడవచ్చు. రోజ్‌మేరీ వాసన ఎలుకలకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. ఇంట్లో రోజ్‌మేరీని నాటితే ఎలుకలు ఉండవు. నిమ్మగడ్డి వాసన తాజాగా ఉంటుంది. ఈ వాసన అంటే ఎలుకలకు అస్సలు నచ్చదు. నిమ్మగడ్డి మొక్కలను ఇంట్లో ఉంచితే ఎలుకల బెడద తప్పుతుంది. 3. కృష్ణతులసికృష్ణతులసి, మన సంస్కృతిలో పవిత్రమైన మొక్కగా ప్రాముఖ్యత పొందినది. ఇది శక్తివంతమైన వాసన కలిగినందువల్ల ఎలుకలకు నచ్చదు. ఇంటి ముందర లేదా తోటలో కృష్ణతులసి మొక్కలను పెంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. ఈ మొక్కల నుంచి వచ్చే సహజ వాసన ఎలుకలను తరిమే శక్తిని కలిగి ఉంటుంది. 4. నీలగిరినీలగిరి మొక్క వాసన కూడా ఎలుకలకు ఇష్టపడే వాసనం కాదు. నీలగిరి నూనెను నీటిలో కలిపి ఎలుకలు ఉండే ప్రాంతంలో పిచికారీ చేయడం, లేదా నీలగిరి ఆకులను ఉంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. దీనిలో ఉండే వాసన అనేక జంతువులను దూరంగా ఉంచుతుంది.



# సినిమా



# సూపర్ స్టార్ స్ఫూర్తితోనే ఆ సీన్ ను తీశా




మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వచ్చిన లూసీఫర్ మూవీ ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఈ సినిమాతో డైరెక్టర్ గా పృథ్వీరాజ్ తన సత్తా ఏంటో చూపించాడు. మోహన్ లాల్ కు కూడా లూసీఫర్ మంచి పేరు తెచ్చిపెట్టింది. కేవలం హిట్ టాక్ మాత్రమే కాకుండా ఆ సినిమా కమర్షియల్ గా కూడా బాగా పే చేసింది. తెలుగులో అదే సినిమాను మెగాస్టార్ చిరంజీవి హీరోగా నయనతార కీలకపాత్రలో రీమేక్ చేశారు. గాడ్ ఫాదర్ అనే టైటిల్ తో రీమేక్ అయిన ఈ మూవీ తెలుగులో కూడా బాగానే ఆడింది. అయితే ఇప్పుడు లూసీఫర్ కు సీక్వెల్ తెరకెక్కింది. ఎల్2: ఎంపురాన్ టైటిల్ తో రూపొందిన ఈ సినిమా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసింది. ఈ సందర్భంగా డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ లూసీఫర్ సినిమాలోని ఓ సీన్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించారు. లూసీఫర్ సినిమాలో మోహన్ లాల్ ఎంట్రీ సీన్ ఆ సినిమాలోనే హైలైట్ గా నిలిచిందనే విషయం తెలిసిందే. ఆ సీన్ ను తాను సూపర్ స్టార్ రజినీకాంత్ స్ఫూర్తితో రాసుకున్నట్టు పృథ్వీరాజ్ తెలిపారు. రజినీకాంత్ గురించి తాను విన్న ఒక కథను స్ఫూర్తిగా తీసుకుని ఆ సీన్ ను తెరకెక్కించానని పృథ్వీ చెప్పారు. చెన్నైలో రజినీ ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలాంటి పరిస్థితులుంటాయో ఓ వార్త చదివానని, అది చదివాక దాన్ని బేస్ చేసుకుని లూసీఫర్ లో మోహన్ లాల్ ఎంట్రీ సీన్ ను రాసుకున్నానని, మూవీలో ఆ సీన్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చిందని ఆయన తెలిపారు. అయితే పృథ్వీరాజ్ సూపర్ స్టార్ రజినీకి చాలా పెద్ద ఫ్యాన్ అనే సంగతి సందర్భం వచ్చిన ప్రతీ సారీ చెప్తూనే వస్తున్నారు. ఎల్2: ఎంపురాన్ ట్రైలర్ ను కూడా పృథ్వీరాజ్ ముందుగా రజినీకే చూపించి ఆయన బ్లెస్సింగ్స్ తీసుకున్నానని, ట్రైలర్ చూశాక రజినీ చెప్పిన మాటల్ని తానెప్పటికీ మర్చిపోలేనని కూడా ట్వీట్ చేసిన పృథ్వీరాజ్ రజినీని ఎప్పుడెప్పుడు డైరెక్ట్ చేస్తానా అని వెయిట్ చేస్తున్నానని, గతంలో ఓసారి ఆ ఛాన్స్ వచ్చినప్పటికీ కొన్ని కారణాల వల్ల అది కుదరలేదని పృథ్వీరాజ్ అన్నారు.

# మద్యపానం..ధూమపానం చేయను!



: నటుడు సప్తగిరి కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి నటుడిగా ప్రమోట్ అయి నేడు తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు దక్కించుకున్నాడు. కమెడియన్ గా, నటుడిగా రాణిస్తున్నాడు. అప్పుడప్పుడు సప్తగిరి ప్రధాన పాత్రల్లోనూ కొన్ని సినిమాలు తెరకెక్కుతున్నాయి. ఇండస్ట్రీకి ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి సక్సెస్ అయిన వాళ్లలో సప్తగిరి కూడా ఒకరు. 'పెళ్లికాని ప్రసాద్' అనే చిత్రంతో త్వరలో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. అయితే ఈ సినిమా టైటిల్ కి తగ్గట్టే ఆయనకు ఇంకా నిజంగానే పెళ్లి కాలేదు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు? అంటే 'చేసుకుందాం..చేసుకుందాం' అంటూనే ఇంతకాలం వాయిదా వేసానన్నారు. కానీ త్వరలోనే పెళ్లి వార్త చెబుతానని నవ్వేసాడు. అలాగే సప్తగిరి మిస్టర్ క్లీన్ మెన్ అంటున్నాడు. అతడికి ఎలాంటి చెడు అలవాట్లు..వ్యసనాలు లేవంటున్నాడు. మద్యపానం..దూమపానం అలవాట్లు లేవన్నాడు. తన మనసులో ఎప్పుడు మంచి ఆలోచనలే ఉంటా యని...రోజును చాలా ఫ్రెష్ గా మొదలు పెడతానన్నారు. నిత్యం, యోగా ధ్యానం చేస్తుంటాను. నా ఆలోచనలు, అలవాట్లే నన్ను ఎప్పుడు తృప్తిగా ఉంచుతాయి. హాస్య నటుడిగా ఎంతో మందిని నవ్విస్తున్నానే తృప్తి నాకెప్పుడు ఉంటుంది. చాలా మంది అప్పటికప్పుడు దొరికితే అదే హ్యాపీనెస్ అనుకుంటారు. కానీ సంతోషం అనేది మాట్లాడితేనో...చూస్తేనో వచ్చేది కాదు. మంచి ఆలోచనలు, జాలి, దయ, కరుణ ఉన్నప్పుడు వాటితో వచ్చే సంతోషంగా వేరుగా ఉంటుంది. అలా ఓసారి ప్రయత్నిస్తే అందులో కిక్ తెలుస్తుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఇతరుల జోలికి వెళ్లకుండా మన పని మనం చేసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు' అని అన్నారు.

# ఎస్ ఎస్ ఎంబీ 29 గురించి
# అలా అనుకుంటే పొరపాటేనా!



'బాహుబలి' నుంచి రాజమౌళి సినిమా షూటింగ్ లు పూర్తి చేసుకుని రిలీజ్ అవ్వడం అన్నది సంవత్స రాలు పడుతోన్న సంగతి తెలిసిందే. ఒక్కో ప్రాజెక్ట్ ని పూర్తి చేసి రిలీజ్ చేయడానికి ఎలా లేదన్నా రెండేళ్లు పడుతుంది. ఇంకా అంతకన్నా ఎక్కువ సమయమే తీసుకుంటారు. 'బాహుబలి' తర్వాత 'ఆర్ ఆర్ ఆర్' పట్టాలెక్కించడానికి...రిలీజ్ చేయడానికి కూడా చాలా సంవత్సరాలే సమయం పట్టింది. అయితే ఎస్ ఎస్ ఎంబీ 29 విషయంలో అంత సమయం పట్టదని ఏడాదిన్నరలోనే సినిమా అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ అయిపోతుందని తొలి నుంచి జోరుగా ప్రచారం సాగుతుంది. అందుకు తగ్గట్టు రాజమౌళి వేసిన షెడ్యూల్స్ కూడా వేగంగా పూర్తవ్వడంతో ఇదంతా ఆ ప్రచారమంతా నిజమయ్యేలా ఉందంటూ అభిమానులు ఆశలు పెంచుకుంటున్నారు. హైదరాబాద్...ఒడిశా షెడ్యూల్స్ చాలా వేగంగా పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈసారి మాత్రం రిలీజ్ అనుకున్న సమయానికి వచ్చేస్తుందని భావిస్తున్నారు. కానీ ఈ ప్రాజెక్ట్ ఎంత పెద్దది? అని అంచనా వేయగలిగేది ఎంత మంది. ఈ సినిమాతో రాజమౌళి పాన్ వరల్డ్ మార్కెట్ పైనే గురి పెట్టాడు. ఎన్టీఆర్, చరణ్, ప్రభాస్ తోనే పాన్ ఇండియాని ఊపేసారు. అలాంటి జక్కన్న దృష్టిలో మహేష్ ఇమేజ్ తో పాన్ వరల్డ్ తప్ప మరో ఆలోచన లేదు ? అన్నది కాదనలేని నిజం. విజయేంద్ర ప్రసాద్ పాన్ వరల్డ్ మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని రాసిన కథ అని ఇప్పటికే లీకులం దుతున్నాయి. రెండు భాగాలుగానూ తెరకెక్కిస్తున్నారు అని వినిపిస్తుంది. అలాంటప్పుడు మొదటి భాగాన్ని ఏడాదిన్నరలో అన్ని పనులు పూర్తి చేసి రిలీజ్ చేయడం అన్నది అసాధ్యమంటున్నారు. సినిమా రిలీజ్ కి రెండేళ్లకు పైగానే సమయం పడుతుందని తాజా సమాచారం.

# రష్మికను అందుకోవడం మిగిలిన వారికి కష్టమే

కిరిక్ పార్టీ సినిమాతో కెరీర్ ను మొదలుపెట్టిన రష్మిక అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. టాలీవుడ్ లోని స్టార్ హీరోలందరితో కలిసి నటించిన రష్మిక నేషనల్ క్రష్ గా మారి దేశమంతా తన గురించి మాట్లాడుకునేలా చేసింది. తన అందం, నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న రష్మిక అశేషమైన క్రేజ్ ను సొంతం చేసుకుంది. నేషనల్ వైడ్ లో ప్రస్తుతం రష్మికకు ఉన్న క్రేజ్ మరే హీరోయిన్ కు లేదు. అమ్మడు ఈ మధ్య పట్టిందల్లా బంగారమే అవుతుంది. తాను నటించిన ప్రతీ సినిమా ఎంతో క్రేజ్ తెచ్చుకోవడంతో పాటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్నాయి. అందుకే ఇప్పుడు రష్మిక




అందరికీ లక్కీ హీరోయిన్ గా మారిపోయింది. ప్రస్తుతం రష్మిక ఇండియన్ సినిమా క్వీన్ గా ఓ వెలుగు వెలుగుతోంది.రష్మిక ఏ ముహూర్తాన పుష్ప సినిమా చేసిందో కానీ ఆ సినిమా తర్వాత నుంచి తన కెరీర్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. పుష్ప నేషనల్ వైడ్ సక్సెస్ అయింది. ఆ తర్వాత బాలీవుడ్ లో చేసిన యానిమల్ మూవీ కూడా బాక్సాఫీస్ వద్ద వండర్స్ సృష్టించింది. ఇక పుష్ప2 గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో దూసుకెళ్తున్న రష్మిక రీసెంట్ గా బాలీవుడ్ లో చేసిన ఛావా సినిమా కూడా భారీ బ్లాక్ బస్టర్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రష్మిక నుంచి తర్వాత రాబోయే సినిమాలపై బజ్ అమాంతం పెరిగిపోయింది. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో దూసుకెళ్తున్న రష్మిక నుంచి త్వరలోనే సికిందర్ మూవీ వస్తోంది. సల్మాన్ ఖాన్ హీరోగా మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు రష్మిక సెంటిమెంట్ కలిసొస్తుందని సల్మాన్ ఫ్యాన్స్ భావిస్తున్నారు. సికిందర్ తో పాటూ రష్మిక చేతిలో పలు ప్రాజెక్టులున్నాయి. వాటిలో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున కీలక పాత్రల్లో తెరకెక్కుతున్న కుబేర ఒకటి. అది కాకుండా రష్మిక ప్రధాన పాత్రలో నటించిన గర్ల్‌ఫ్రెండ్ మూవీ రిలీజ్ కు రెడీ అవుతోంది. దాంతో పాటూ రెయిన్ బో అనే సినిమాలో కూడా రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రష్మిక ఫేమ్, కెరీర్, క్రేజ్ ను చూసి మిగతా హీరోయిన్లు అసూయ పడే స్థాయిలో ఇప్పుడామె ఉంది. చూస్తుంటే ఇప్పట్లో రష్మిక స్థాయిని అందుకోవడం మిగిలిన వారికి కష్టమే అనిపిస్తోంది.



# వైష్ణవి చైతన్యతో సిద్ధు.. ఓ ముద్దు

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'జాక్' ప్రేక్షకుల్లో భారీ అంచనాలు క్రియేట్ చేస్తోంది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'కొంచెం క్రాక్' అనే క్యాచీ ట్యాగ్ లైన్‌తో మరింత ఆసక్తి పెంచుతున్నారు. వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానున్న ఈ సినిమా ప్రమోషన్స్ వేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా 'జాక్' నుంచి 'కిస్ సాంగ్' విడుదలైంది. ఇక హైదరాబాద్ లోనే ఈ లిరికల్ సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. విడుదలైన క్షణాల్లోనే ఈ సాంగ్ ట్రెండింగ్‌లోకి ఎక్కింది. ఇప్పటికే టీజర్‌కు సూపర్ రెస్పాన్స్ రావడంతో, ఇప్పుడు 'కిస్ సాంగ్' సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేసింది. పాటకు సంబంధించిన పోస్టర్ కూడా ఆకట్టుకుంటోంది. సాంగ్ విషయానికి వస్తే, 'జాక్' తన ప్రేయసితో ఓ ముద్దు కోసం ప్రైవసీగా ఉండే చోటు వెతుకుతున్నట్లు కనిపిస్తోంది. ఆ వేదికగా ఓ సినిమా థియేటర్‌ను ఎంచుకున్నట్లు అర్థమవుతోంది. అల్లరి టచ్‌తో కూడిన ఈ రొమాంటిక్ మెలోడీ పాట యువతను బాగా ఆకట్టుకునేలా ఉంది. సిద్ధు-వైష్ణవి కెమిస్ట్రీ హైలైట్‌గా నిలిచింది. సురేష్ బొబ్బిలి సంగీతం అందించగా, సనారే లిరిక్స్ అందించారు. జావేద్ అలీ, ఆమల చెబోలు గాత్రం ఈ పాటకు ప్రత్యేకమైన అందం తెచ్చిపెట్టింది.పాట విజువల్స్ పరంగా స్టైలిష్‌గా, కలర్ ఫుల్‌గా కనిపిస్తోంది. రాజు సుందరం కొరియోగ్రఫీని సమకూర్చిన ఈ పాటలో సిద్ధు యాక్టింగ్ సహజంగా ఉంది. వైష్ణవి చైతన్య లుక్స్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. థియేటర్ బ్యాక్‌డ్రాప్‌లో క్యాప్చర్ చేసిన లొకేషన్స్ కూడా మంచి ఫీల్‌ను అందించాయి. మొత్తానికి, 'కిస్ సాంగ్' లవ్ అండ్ ఫన్ టచ్‌తో సినిమాపై క్యూరియాసిటీ పెంచింది. ఏప్రిల్ 10న రాబోతున్న 'జాక్' సినిమా ఎలా ఉంటుందో చూడాలి. ఇక జాక్ సినిమా కేవలం రొమాంటిక్ లవ్ స్టోరీ గానే కాకుండా ఒక హై వోల్టేజ్ యాక్షన్ టచ్ కూడా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బొమ్మరిల్లు భాస్కర్ కంప్లీట్ గా తన స్టైల్ కు భిన్నంగా తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతుంది. సినిమాకు సంబంధించిన అన్ని పనులు ముగిశాయి. ఇక రిలీజ్ డేట్ విషయంలో మార్పులు చేసే ఆ అవకాశం ఉన్నట్లు ఆమధ్య టాక్ వచ్చింది. కానీ అందులో నిజం లేదు. ప్రస్తుతం మేకర్స్ పక్కా ప్రణాళికతో అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు ఈ సినిమాను తీసుకు వస్తున్నారు.



# పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన




సూర్యాపేట అర్బన్, మార్చి 21 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను ఎస్పీ నర్సింహ పరిశీలించారు. పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమైన సంగతి తెలిసిందే. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలికల ప్రభుత్వ పాఠశాల, నంబర్-2, అంజలి స్కూల్ పరీక్ష కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా కూడా లోపాలు ఉ ండకుండా పర్యవేక్షణ చేయాలన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్‌ను సమర్ధంగా నియంత్రించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని, ఎవరూ అవకతవకలకు పాల్పడవద్దన్నారు. ఎస్పీ వెంట పట్టణ ఎస్ఐ ప్రవీణ్, బందోబస్తు సిబ్బంది ఉన్నారు.

# కర్నూలు నగరంలో సంజన్న హత్య కేసులో 5 మంది ముద్దాయిలు అరెస్టు ...

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్. ?
హత్య కేసుకు ఉపయోగించిన ఆయుధాలు, కార్లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం .
రౌడీ షీటర్ల పై నిఘా పెంచాం.
రెండు కుటుంబాల మధ్య గొడవలే ఈ హత్యకు కారణం

కర్నూలు(విజయ సారథి):కర్నూలు పట్టణంలో ఈనెల 14వ తేదీ శరీన్ నగర్ లో జరిగిన కాశపోగు సంజన్న హత్య కేసులో ఐదుగురు నిందితులను కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు.ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విలేకరుల సమావేశం నిర్వహించి నిందితుల వివరాలు వెల్లడించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రెండు కుటుంబాల మధ్య తరచూ ఘర్షణలు జరిగాయన్నారు. హత్య కేసులోని నిందితులను ప్రాథమికంగా అరెస్ట్ చేశాం,మిగితా ఆధారాలు సేకరించి ఎవరైనా ఉంటే వారిని కూడా అరెస్ట్ చేస్తామన్నారు.ప్రతి ఆదివారం క్రైమ్ హిస్టరీ ఉన్న వారిని పోలీసు స్టేషన్లకు పిలిపించి విచారిస్తున్నామన్నారు. రౌడీ షీటర్ల పై నిఘా పెంచామన్నారు. జరిగిన విషయం...14 వ తేదీన రాత్రి సుమారు 09.30 గంటల ప్రాంతంలో కర్నూల్ టౌన్ శరీన్ నగర్ , అల్లి పీర వీర స్వామి భజన మందిరంలో భజన ముగించుకొని బయటకు వస్తున్న కాశపోగు సంజన్న( వయస్సు, 60 సంవత్సరాలు తండ్రి కె.రాజన్న) పై అదే ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ వడ్డె ఆంజనేయులు అతని కుమారులు, అనుచరులు మరియు మరి కొంతమంది కత్తులు, పిడిబాకులు, కోడవాళ్ళతో దాడి చేసి చంపినారు.?కాశపోగు సంజన్న ( 30 వ వార్డు కార్పోరేటర్ జయరాముడు యొక్క తండ్రి) తెలుగు దేశం పార్టీ నాయకుడు. ? జయరాముడు ఫిర్యాదు పై కర్నూల్ నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 95/ 2025 నందు వడ్డే ఆంజనేయులు అలియాస్ ఆంజి అతని ముగ్గురు కుమారులు, అతని భార్య మరియు కొంతమంది పై మరి కొంతమందిపై దాడి హత్య మరియు ఎస్సీ ఎస్టీ అత్యాచారాలు చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు అధికారిగా మహిళా పిఎస్ డిఎస్పి కె. శ్రీనివాస చారి కి అప్పగించడమైనది. ? దర్యాప్తులో సాంకేతిక ఉపకరణాలను ఉపయోగించుకొని, ముద్దాయిల కదలికలు మరియు వారు వాడిన వాహనాలను సీసీటీవీ ల ద్వారా కనుగొని, ఈ దినము శుక్రవారం కాదాంబరి టౌన్ షిప్ వద్ద నిర్జన ప్రదేశంలో ముద్దాయిలను అరెస్టు చేశామని వారు తెలిపారు.1) వడ్డే ఆంజనేయులు (52) అతని ముగ్గురు కొడుకులు 2) వడ్డే శివ కుమార్ (20) 3) వడ్డే తులసి (23) 4) రేవంత్ (22) 5) (వారి అనుచరుడు) మాల అశోక్(30) లను అరెస్టు చేయడమైనది,వీరందరిది కర్నూలు టౌన్ శరీన్ నగర్. వారి వద్ద నుండి హత్యకు వాడిన వేట కొడవళ్ళు, పిడిబాకు, రక్తపు మరకలు గల బట్టలు, సెల్ ఫోన్లు, కర్రలు హత్యా సమయంలో వాడిన కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ముద్దాయిలను సత్వరముగా కోర్టు ముందు హాజరు పరిచి, విచారణ వేగవంతం చేసి కఠినముగా శిక్ష పడేటట్లు చేయవలెనని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. పై హత్యకు వడ్డే ఆంజనేయులు మరియు మృతుడు సంజన కుటుంబ సభ్యులు




మధ్య ఉన్న వారి పాత కక్షలు, వార్డులో ఆధిపత్య పోరు కారణమైనట్లుగా దర్యాప్తులో వెలుగు చూసిందన్నారు. పై కేసులో చాకచక్యంతో వేగంగా కేసును చేధించి త్వరగా ముద్దాయిలను అరెస్టు చేసిన దర్యాప్తు అధికారి డి.ఎస్.పి మహిళా పోలీస్ స్టేషన్ కె.శ్రీనివాసచారి, కర్నూల్ ఎస్డిపిఓ, శ్రీ,జె. బాబు ప్రసాద్ గారిని మరియు కర్నూల్ నాల్గవ పట్టణ సీఐ మధుసూదన్ గౌడ్, కర్నూల్ 3 టౌన్ సిఐ శేషయ్య, కర్నూల్ రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, కర్నూల్ తాలూకా యుపిఎస్ సీఐ శ్రీధర్, కోడుమూరు సిఐ తబ్రేజ్ మరియు సైబర్ సెల్ సీఐ ఎస్ వేణుగోపాల్ తో పాటు ఎస్. ఐ లను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

# కాళేశ్వరాన్ని చతికిలపడుతోందా... పడేస్తున్నారా

కరీంనగర్, మార్చి 21, (న్యూస్ పల్స్) నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వారి పర్యవేక్షణలో రెండు అడుగులు కుంగిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మళ్లీ కట్టాలని అంటున్న ఈ తరుణంలో తెలంగాణలో వ్యవసాయ రంగానికి, తాగునీటికి ఇబ్బందికరంగా మారే పరిస్థితులు వచ్చే అవకాశముందని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ శాసన సభలో ప్రకటన చేయడం చర్చకు దారితీసింది.అంటే కాళేశ్వరం గొప్పతనాన్ని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకున్నట్లేననే ప్రచారానికి బీఆర్ఎస్ పార్టీ వర్గాలు తెరలేపారు. అయితే ఆ ప్రకటన ఏ సందర్భంలో చేశారు. ఎందుకు ఒక ఎమ్మెల్యే ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేయించిందనే విషయమై సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన ప్రధాన బ్యారేజీ మూడు గేట్లు కుంగిపోవడంతో ప్రమాదకరమని భావించి, గద్దెనెక్కిన కొన్ని రోజుల వ్యవధిలోనే బ్యారేజీలో ఉన్న నిలువనీటిని పూర్తిగా విడిచిపెట్టారు. ఇది తొందరపాటు చర్య అని బీఆర్ఎస్ తీవ్రంగా ప్రభుత్వంపై విరుచుకుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో కుట్ర పూరితంగా వ్యవహరించిందని, మూడు గేట్లు కుంగిపోవడం వల్ల జరిగే నష్టం ఏమిలేదని, వాటిని మరమ్మతు చేస్తే సరిపోతుందని బీఆర్ఎస్ నాయకులు నెత్తినోరు మొత్తుకున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా పిలువబడే ఈ ప్రాజెక్టు ఇలాగే కొనసాగితే అపర భగీరథుడని కేసీఆర్ పేరు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందని, లేనిపోని ఆరోపణలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారమని ఆరోపించారు. అయితే ఒకవైపు ఈ విషయమై ట్రిబ్యునల్ ప్రాజెక్టు నిర్మాణంలో బాధ్యులైన వారందరినీ ప్రశ్నించే ప్రక్రియ నడుస్తుండగా, మరోవైపు ఈ ప్రాజెక్టు గేట్ల మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి నిలువ చేయకుంటే సాగు, తాగు నీటి సమస్యలు తలత్తే అవకాశాలు ఉన్నాయని తన అభిప్రాయం వ్యక్తం చేసింది.ప్రాజెక్టు ఎత్తిపోతల మూలంగా గోదావరి ఎగువ ప్రాంతంలో నీటి సమస్య లేకుండా జలకళ ఉట్టిపడింది. అలాగే భూగర్భ జలాలు పెరిగి సాగుకు సమస్య లేకుండా చేశాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు చతికిల పడడంతో నీరు ఎతిపోసే అవకాశం లేకుండా పోవడంతో జలశయాల్లో నీటి మట్టం రోజురోజుకు తగ్గుముఖం పట్టడం వల్ల ఆందోళనకు కారణమవుతోంది. గత రబీ, ఖరీఫ్ సీజన్లలో నీటి సమస్య పెద్దగా కనిపించలేదు. ప్రస్తుత రబీకి పంట పొలాలకు నీరందించడమే కాకుండా తాగునీటికి కూడా సమస్యగా పరిణమించవచ్చని భావిస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు పడుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ప్రస్తుతం వేసవి కాలంలో సమస్యలు తలత్తే అవకాశాలున్నాయని, అందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలకు సహకరించాలని ముందస్తు శాశనసభ వేదికగా ఒక ఎమ్మెల్యే ద్వారా దీనికి సంబంధించి ఒక ప్రకటన విడుదల చేయడం వెనుక ఆంతర్యం బోధపడుతోంది. ఈ ప్రకటన ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనాన్ని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుందనే ప్రచారానికి ఊతమిచ్చినట్లైంది. ఇప్పటి వరకు కాళేశ్వరం ప్రాజెక్టు లోపభూయిష్టమని, పనికిరాని ప్రాజెక్టు కట్టి ప్రజల నెత్తిన అప్పుల భారం మోపారని, ప్రాజెక్టు ఆగిపోయినా అనుకున్న స్థాయిలో సాగుతో పాటు ఎక్కువ దిగుబడి వచ్చిందని ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు శాశనసభ సమావేశాల్లో ఒక ఎమ్మెల్యేతో ఇలాంటి ప్రకటన చేయించడానికి కారణాలేమై ఉంటాయని చర్చ మొదలయ్యింది. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం మూలంగా సాగుబడి ఎక్కువైందా, తాగునీటి సమస్య పూర్తిగా లేకుండా పోయిందా అనే విషయం మళ్లీ చర్చకు దారితీసిందిఅయితే ఈ ప్రాజెక్టు నిర్మాణం, ఎత్తిపోతల ద్వారా ప్రధాన జలాశయాలను నీటితో నింపడమనే ప్రక్రియతో ఎక్కడ చూసినా జలకళ కనిపించిన మాట వాస్తవమే. కాని శ్రీపాదసాగర్(ఎల్లంపల్లి), శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకు దిగువ కాళేశ్వరం ప్రాజెక్టు కింద భాగం వరకు కొత్తగా ఒక్క ఎకరానికి ఈ ప్రాజెక్టు మూలంగా నీరు అందలేదని ఆయా ప్రాంతాల రైతులు చెబుతున్నారు. ఎకబిగిన వరుసగా నీటిని ఎత్తిపోసే ప్రక్రియలో తమ భూములకు నీరు అందించాలనే ఆలోచన పాలకులు చేయలేదని ఆరోపించారు. కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రమే కాలువల ద్వారా నీరందించారని, తమ ప్రాంతంలో కనీసం కాల్వల నిర్మాణం చేయలేదని అంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అద్భుతమే కాని తమకు మాత్రం ఈ ప్రాజెక్టు వల్ల ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు అభిప్రాయపడ్డారు.

# ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో అగ్నిప్రమాదం..

పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం




హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ (ఏబీబబితిఇవ అధికారిక నివాసంలో ఇటీవలే అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆయన నగరంలో లేరు. దీంతో కుటుంబ సభ్యులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. ఆ తర్వాత బంగ్లాలో పెద్ద మొత్తంలో నగదును గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అధికారులు ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మొత్తం లెక్కల్లో చూపని నగదుగా గుర్తించారు.ఇక ఈ విషయాన్ని తెలుసుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా కొలీజియం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కొలీజియం సిఫార్సు మేరకు జస్టిస్ యశ్వంత్ వర్మపై బదిలీ వేటు వేశారు. ఆయన్ని అలహాబాద్ హైకోర్టు (ంశ్రీశ్రీజీష్ట్రజీఎజీట ఊతిణష్ట్ర అనీబీతీబి)కు బదిలీ చేసినట్లు సంబంధితన వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, యశ్వంత్ వర్మ గతంలో అలహాబాద్‌లోనే పనిచేశారు. 2021 అక్టోబర్‌లో ఢిల్లీకి వచ్చారు. అయితే, జస్టిస్ వర్మను బదిలీ చేయడం వల్ల న్యాయవ్యవస్థ ప్రతిష్ట దెబ్బతింటుందని, న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుందని కొలీజియంలోని కొంతమంది న్యాయమూర్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం నేపథ్యంలో జస్టిస్ వర్మ స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని వారు కోరారు. మరోవైపు జస్టిస్ వర్మపై దర్యాప్తు, అభిశంసన చర్యలు ప్రారంభించేందుకు కూడా చర్చలు జరుగుతున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి.

## ఉమ్మడి వరంగల్ లో పది పరీక్షలు ప్రారంభం

వరంగల్,వరంగల్ ఉమ్మడి జిల్లాలో టెన్త్ పరీక్షలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. అధికారులు పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసారు. ఈసారి ఐదునిమిషాలు ఆలస్యమైనా అనుమతించమన్నారు అధికారులు. పరీక్ష డ్యూటీ కి వచ్చే ఇన్విజిలేటర్లు మొబైల్స్ తీసుకురావద్దని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల దగ్గర సెక్షన్ 163 బీఎన్ఎస్ అమలు చేసారు. సీసీ కెమెరాలతో పూర్తి పర్యవేక్షణ చేస్తున్నారు.

# కాంగ్రెస్ పాలన పంచతంత్రంలో నీలిరంగు పూసుకున్న నక్క లాంటిది : హరీశ్‌రావు

హైదరాబాద్ : కాంగ్రెస్ పాలన పంచతంత్రంలో నీలిరంగు పూసుకున్న నక్క లాంటిది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పది సంవత్సరాలు పరుగులు తీసిన ప్రగతి రథానికి రేవంత్ మార్క్ ప్రజాపాలన స్పీడ్ బ్రేకర్‌గా మారిందని ధ్వజమెత్తారు. టాప్ గేర్‌లో పరుగులు పెడుతున్న రాష్ట్రం క్రమక్రమంగా రివర్స్ గేర్‌లో పడే ప్రమాదం క్లియర్‌గా కనిపిస్తున్నది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.ఈసారి బడ్జెట్ లో ఆరుగ్యారంటీలలోని కీలక అంశాలపై మీరు ప్రతిపాదనలు కూడా పెట్టలేదంటేనే మీలో ఆత్మవిశ్వాసం లేకుండా పోయిందని చెప్పకనే చెప్పారు. రాజ్యం అసమర్థమైనదిగా మారినప్పుడు ప్రజలపై అణచివేత ప్రయోగిస్తుంది. కనుక రాబోయే రోజుల్లో ప్రజలకు లభించేవి ముఖ్యమంత్రి తిట్లు, పోలీసుల నుండి కొట్లు. కేసీఆర్ పాలనలో ప్రజలు సంక్షేమాన్ని అభివృద్ధిని చవి చూస్తుంటే మీరు వచ్చి లేని ఆశలు రేపారు. మిమ్మల్ని నమ్మిన పాపానికి జనాన్ని కాట గలిపారు. వైకుంఠపాళిలో పెద్ద పాము మింగినట్టు అయింది. మీ మార్పేమిటో జనానికి తెలిసిపోయింది. జనం తీర్పేమిటో ఓట్ల రూపంలో తెలియడానికి కొంత కాలం మిగిలి ఉందని హరీశ్‌రావు అన్నారు.బడ్జెట్‌పై తన వాదనను ముగించే క్రమంలో చివరగా.. పంచతంత్రంలో చిన్నయసూరి చెప్పిన నీలిరంగు నక్క కథను హరీశ్‌రావు చెప్పారు. ఒక నక్క ఆహారాన్ని వెతుక్కుంటూ ఊర్లోకి వచ్చిందట. అక్కడ రజకులు బట్టలకు వాడే నీలిరంగు ఉన్న తొట్టిలో పడిపోయింది. దీంతో ఆ నక్క ఒంటి నిండా నీలిరంగు అంటుకున్నది. ఆ తర్వాత అది మళ్లీ అడవిలోకి పోయింది. నీలిరంగు నక్కను చూసి ఇదేదో కొత్త జంతువు అనుకొని అడవిలో ఉన్న మిగిలిన జంతువులన్నీ భయపడ్డయి. ఇదేదో బాగుంది అనుకున్న నక్క? నేను దేవుడు పంపిన దూతను, ఈరోజు నుంచీ నేనే మీకు రాజును అని ఆ నక్క అన్నదట. జంతువులు భయంతో అంగీకరించాయి. ఆ నక్క ఎన్ని కష్టాలు పెట్టినా భరించాయి. ఒకరోజు ఆ నక్క పెద్ద సభ పెట్టింది. కొత్త చట్టాల గురించి చెబుతున్నది. అంతలోనే పెద్ద వర్షం పడి ఆ నక్క ఒంటికి అంటిన నీలిరంగంతా కరిగిపోయింది. నక్క నిజ స్వరూపం బయటపడింది. మాయమాటలతో, మారు వేషాలతో పెట్టే భ్రమలు ఎక్కువ కాలం నిలవవు అన్నది ఈ నీలిరంగు నక్క కథలోనీతి సూత్రం అధ్యక్షా.. ఈ కథలోలాగానే ఈ కాంగ్రెస్ వాళ్ల మాయమాటలు ఎక్కువకాలం నిలవవు. వీళ్ల మాయమాటలు, కుటిల నీతి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థమైపోయింది. జై తెలంగాణ? జై కేసీఆర్? అని నినదిస్తూ హరీశ్‌రావు తన ప్రసంగాన్ని ముగించారు.



# జాతీయ గీతాన్ని అగౌరపర్చిన నితీశ్ కుమార్.. తేజస్వీ యాదవ్ మండిపాటు



పాట్నా: బీహార్ సీఎం నితీశ్ కుమార్ జాతీయ గీతాన్ని అగౌరపర్చారు. జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో పక్కనున్న వారితో మాట్లాడేందుకు ఆయన ప్రయత్నించారు. అలాగే సైగలు చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో సీఎం నితీశ్ కుమార్ తీరుపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండిపడ్డారు. జాతీయ గీతాన్ని ఆయన అగౌరపర్చడంపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'బీహార్ సీఎం నితీశ్ కుమార్ నిన్న జాతీయ గీతాన్ని అగౌరవపరిచారు. 'బీహారీ'గా నేను సిగ్గుపడుతున్నా. ఈ సంఘటన చాలా దురదృష్టకరం. సీఎం నితీశ్ కుమార్ పదవీ విరమణ చేయాలి' అని మీడియాతో అన్నారు.కాగా, బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ నాయకురాలు రబ్రీ దేవి కూడా ఈ సంఘటనపై స్పందించారు. 'ఆయన (బీహార్ సీఎం నితీశ్ కుమార్) మానసిక స్థితి సరిగా లేదు. ఆయన మనసు పని చేయకపోతే తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని అన్నారు.మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ఆరోగ్య, మానసిక పరిస్థితిపై ఆర్జేడీ ఎంపీ మిశా భారతి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. రోజూ మహిళలను, పిల్లలను ఆయన అవమానిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీహార్ ఎవరి చేతుల్లో ఉన్నదో అన్నది ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆలోచించాలని సూచించారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి : తవిటి వెంకటమ్మ

కట్టంగూర్, మార్చి 21 : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు అందించాలని ఆశా వర్కర్ల సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం కట్టంగూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి ప్రసూతి సెలవుల సర్కులర్ జారీ చేయాలన్నారు. అనంతరం వైద్యాధికారి శ్వేతకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు చెవుగోని ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు చెరుకు జానకి, ఆశా వర్కర్లు శోభ, పుష్పాంజలి, రేణుక, పద్మావతి, సునీత, జ్యోతి, మంగమ్మ, పార్వతమ్మ, సుజాత పాల్గొన్నారు.



# త్వరలో అమెరికా నుంచి అక్రమ వలసదారుల రాక.. ప్రకటించిన కేంద్రం

తాను గెలిస్తే అక్రమ వలసదారులను దేశం నుంచి సాగనంపుతానంటూ చేసిన శపథాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నెరవేర్చుకుంటున్నారు. అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ఇప్పటికే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న పలు దేశాలకు చెందిన వారిని ప్రత్యేక విమానాల్లో స్వదేశాలకు పంపిస్తున్న విషయం తెలిసిందే.

## పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

### అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

అనంతపురం(విజయ సారథి):అనంతపురంలోని మారుతీనగర్ మూడవ క్రాస్ లో ఉన్న గుడ్ చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి పరీక్షలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.అనంతపురం(విజయ సారథి):పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మారుతీ నగర్ మూడవ క్రాస్ లో ఉన్న గుడ్ చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏ మరియు బి పదవ తరగతి పరీక్ష సెంటర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు చేసిన బల్లలు (డెస్కులు) చాలా చిన్నవిగా ఉన్నాయని, వాటిని మార్చాలని, అలాగే వెలుతురు సరిగా లేని రూములలో లైట్లు వేయాలని, పరీక్షలు నిర్వహించే



ముందు విద్యాశాఖ అధికారులు ప్రతి పరీక్ష కేంద్రాలలోని వసతులను పరిశీలించాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, ఎక్కడైనా అలసత్వం వహిస్తే వారిపై వెంటనే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో 135 పరీక్ష కేంద్రాలలో ఈరోజు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 31,009 గాను 30,213 మంది హాజరు కావడం జరిగిందని, 796 మంది గైర్హాజర్ కావడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రైవేట్ 30 మంది విద్యార్థులకుగాను 16 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 14 మంది గైర్హాజర్ అయ్యారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 810 మంది గైర్హాజర్ కావడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు గాను 135 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, 30 సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులను, 07 ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులను, 1,410 ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈరోజు జిల్లా కలెక్టర్ 1 కేంద్రాన్ని, జిల్లాస్థాయి పరిశీలకులు 6 కేంద్రాలను, జిల్లా విద్యాశాఖ అధికారి 1 కేంద్రాన్ని, అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ 1 కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్క్వాడ్ 37 కేంద్రాలను, మొత్తం 46 పరీక్షా కేంద్రాలను సందర్శన / తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు తాగునీటి వసతితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు ఒత్తిడిలకు లోనుకాకుండా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునని సూచించారు. జిల్లాలోని 135 పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ ప్రసాద్ బాబు, అనంతపురం రూరల్ తహసీల్దార్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):తీవ్ర వేసవి నేపథ్యంలో ఎండ తీవ్రతకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు.వడదెబ్బ లక్షణాలుతలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం మత్తు నిద్ర కలవరింతలు, ఫిట్స్, లేదా పూర్తి అపస్మారక స్థితి.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు? తెలుపు రంగుగల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలి.? తలకు టోపి పెట్టుకోవాలి లేదా రుమాలు కట్టుకోవాలి.? ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్ కలిపిన నీటిని త్రాగవలెను. ఓరల్ రీహైడ్రేషన్ కలిపిన నీటిని త్రాగవచ్చును.? వడదెబ్బకు గురి అయిన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలి.? వడదెబ్బకు గురి అయిన వారిని తడిగుడ్డతో శరీరం అంతా తుడువవలెను. ఐస్ వాటర్ బట్టను నుంచి శరీరం అంతా తుడువవలెను. శరీర ఉష్ణోగ్రత 101 – డిగ్రీస్ కంటే లోపు వచ్చేవరకు



ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి మరియు ఫ్యాన్ కింద ఉంచాలి.? వడదెబ్బకు గురి అయినవారు సాధారణ స్థితికి రానిచో వారిని శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను.? మంచినీరు ఎక్కువ సార్లు త్రాగాలి.? ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు మంచి నీరు త్రాగాలి.? ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసముగాని, కొబ్బరి నీరు లేదా చల్లని నీరు త్రాగాలి.? తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తలతిరుగుట మొదలైన అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గరలో వున్న డాక్టరు గారిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చును.ఎండ తీవ్రంగా ఉన్నపుడు చేయకూడనివిచీ సూర్య కిరణాలకు, వేడి గాలికి గురి కాకుడదు, వేడిగా ఉన్న సూర్యకాంతిలో గొడుగు లేకుండా తిరగరాదు.చీ వేసవికాలంలో నలుపురంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదు.చీ తలకు టోపీ లేక రుమాలు లేకుండా సూర్యకాంతిలో తిరగరాదు.లీ వడదెబకు గురి అయిన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదు.చీ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చుటలో ఏమాత్రం ఆలస్యం చేయరాదు.చీ మధ్యాహ్నం తరువాత (అనగా ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య కాలంలో) ఆరుబయట ఎక్కువ శారీరిక శ్రమతో కూడిన పని చేయరాదు.చీ ఎండలో బయట నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్ధములు మరియు తేనె తీసుకొన కూడదు.చీ శీతలపానీయములు మరియు మంచు ముక్కలు వంటివి తీసుకొంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యము ఏర్పడుతుంది. వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూచనలను పాటించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.

## కైలాసద్వారం వద్ద ఏర్పాట్ల పరిశీలన

### ఉగాది మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### ఏర్పాట్లను సమీక్షించిన కార్యనిర్వహణాధికారి

### మంచినీటి సరఫరా పకడ్బందీగా ఉండాలని ఆదేశం

### పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు





శ్రీశైలం(విజయ సారథి):ఉగాది మహోత్సవాలు 27.03.2025 నుండి 31.03.2025 వరకు అయిదు రోజులపాటు నిర్వహింపబడనున్నాయి.ఈ ఉత్సవాల సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు పాదయాత్రతో క్షేత్రాన్ని చేరుకుంటున్నారు.ఇందులో భాగంగా కైలాసద్వారం వద్ద భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేయడం కైలాసద్వారం వద్ద భక్తులు సేద తీరేందుకు వీలుగా విశాలమైన తాత్కాలిక షెడ్డు ఏర్పాటు చేయబడింది.కైలాసద్వారానికి నిరంతరం మంచినీటి సరఫరా చేయడం జరుగుతోంది. ముఖ్యంగా కైలాసద్వారం నుండి భీమునికొలను వరకు తాత్కాలిక పైప్ లైన్ ద్వారా మంచినీరు అందజేయబడుతున్నాయి.కైలాసద్వారం–భీముని కొలను మార్గంలో ఆరు చోట్ల తాత్కాలికంగా 1000 లీటర్ల సామర్థ్యం గల ఆరు సింటెక్స్ ట్యాంకులు ఏర్పాట్లు చేయబడ్డాయి. అదేవిధంగా కైలాసద్వారం వద్ద 5000 లీటర్ల సామర్థ్యం గల 8 సింటెక్స్ ట్యాంకులు అదనంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. కైలాసద్వారం వద్దగల 20 వేల లీటర్ల సామర్థ్యం గల శ్వాశ్వత మంచి నీటి ట్యాంకుల ద్వారా కూడా నీటి సరఫరా చేయడం జరుగుతోంది.ఈ ఏర్పాట్ల పరిశీలన భాగంగా శుక్రవారం కార్యనిర్వహణాధికారి వారు సంబంధిత ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగ అధికారులతో కలిసి కైలాసద్వారం, భీమునికొలను మెట్లమార్గం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. అదేవిధంగా హటకేశ్వరం, సాక్షిగణపతి వద్ద కూడా ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ ఎటువంటి అంతరాయం లేకుండా మంచినీటి సరఫరా ఉండాలన్నారు. అధికారులందరూ కూడా పరస్పర సమన్వయంతో ఆయా ఏర్పాట్లలలో నిమగ్నం కావాలన్నారు.అనంతరం కార్యనిర్వహణాధికారివారు కైలాసద్వారం వద్ద కన్నడ స్వచ్ఛందసేవకులు నిర్వహిస్తున్న అన్నదాన శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ దాతలు నిర్వహిస్తున్న అన్నదానానికి దేవస్థానం తరుపున పూర్తి సహాయ. సహకారాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అక్కడి అన్నదానానికి దేవస్థానం తరపున పాలు, మజ్జిగను అందజేయాలన్నారు.అక్కడి అన్నదాన నిర్వహణకు దేవస్థానం చలువపందిర్లతో పాటు తాత్కాలిక విద్యుద్దీకరణను కూడా ఏర్పాటు చేసింది.తరువాత కార్యనిర్వహణాధికారి అన్నదాన నిర్వాహకులతో మాట్లాడుతూ తప్పనిసరిగా శుచీ శుభ్రతలను పాటించాలన్నారు. తాజాకూరగాయలనే వాడాలని సూచించారు. ముఖ్యంగా ఆహారపదార్థాలపై ఎప్పటికప్పుడు మూతలు పెడుతుండాలన్నారు.ఇంకా వారు మాట్లాడుతూ కైలాసద్వారం వద్ద తగినంత పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి చెత్తా,చెదారాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుండాలని దేవస్థానం పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా కైలాసద్వారం వద్ద భక్తులు కొబ్బరికాయలను సమర్పించే ప్రదేశములలో తగు పారిశుద్ధ్య ఏర్పాట్లు వుండాలన్నారు.ఈ ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా కార్యనిర్వహణాధికారివారు కాలిబాటతో వచ్చే పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించారు. కాలిబాటలోని ఏర్పాట్ల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులు అందరు కూడా ఆయా ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.అదేవిధంగా దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ శ్రీస్వామి అమ్మ వార్లను దర్శించుకోవాలని కూడా భక్తులకు సూచించారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి. మురళీబాలకృష్ణ, ఎం. నరసింహారెడ్డి, పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.వి. సుబ్బారెడ్డి, సంబంధిత సహాయ ఇంజనీర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.




## చిన్నారుల ఆరోగ్యం – దేశానికి సౌభాగ్యం”

నంద్యాల(విజయ సారథి):చిన్నారుల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టంకంగా చేపట్టిన రాష్ట్రీయ బాల స్వాస్థ్య ఆరోగ్య కార్యక్రమములో భాగంగా రెఫర్ చేయబడిన చిన్నారుల రవాణా సౌకర్యార్థం ఉచిత రవాణా వాహనమును ఈరోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ సార్ గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట రమణ సార్ గారు మాటలాడుచు, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆరోగ్య కార్యకర్తలు, వైద్యాధికారులు వారి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో రిజిస్టర్ అయిన 3-6 సంవత్సరముల వయసు పిల్లలను, 0-3 సంవత్సరము చిన్నారులను సంచార చికిత్స క్యాంపులలో మరియు అవసరం అయితే ఇండ్ల వద్ద పరీక్షలు చేస్తారని మరియు ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న 1 -12 వ తరగతి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చికిత్సలు అందిస్తారని మరియు పుట్టుకతో వచ్చే నాలుగు రకాల వ్యాధ్యులతో బాధ పడుచున్న (4అబ) వారిని గుర్తించి,



నంద్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణములో ఉన్న జిల్లా బాలల ముందస్తు చికిత్సా కేంద్రానికి ( డైస్ ), మరియు సంబంధిత వైద్య నిపుణుల చికిత్సల కొరకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రులకు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తారని, వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి రెఫర్ చేయబడిన ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి రవాణా సౌకర్యం కల్పించడానికి రాష్ట్రీయ బాల ఆరోగ్య రక్ష కార్యక్రమం జిల్లా ప్రోగ్రాం అధికారి పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వము ఉచిత రవాణా వాహనం ఏర్పాటు చేయడము జరిగినదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కాంతారావు నైక్, డాక్టర్ అంకిరెడ్డి, డైస్ చిన్న పిల్లల వైద్య నిపుణులు, వైద్యాధికారులు, డెంటల్ వైద్యులు, సిబ్బంది, ఆర్.బి.ఎస్.కె. సిబ్బంది పాల్గొన్నారు.”జన్యు పరమైన వ్యాధులతో బాధ పడే చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి.”ఈరోజు ప్రపంచ డౌన్ సిండ్రోమ్ అవగాహనా దినోత్సవం సందర్భంగా డైస్ లో డౌన్ సిండ్రోమ్ బాధిత చిన్నారుల తల్లులతో నిర్వహించిన అవగాహనా కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి మరియు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అరుణ జ్యోతి పాల్గొని, తల్లులను ఉద్దేశించి మాటలాడుచు, పిల్లలో వచ్చే చాల రకాల వ్యాధులకు ప్రధాన కారణమూ జన్యు పరంగా వస్తాయని, అందులో ముఖ్యంగా అటిజం, మెంటల్ రెటార్డినేషన్, మూర్ఛ, హృదయ సంబంధ, కంటి, చెవి సంబంధిత, ఎదుగుదల లోపాలు, నడవలేకపోవడము, మాట్లాడలేకపోవడము, నరాల సంబంధిత అవయవ లోపాలు మొదలగు సమస్యలతో జన్మిస్తారని, ఈ పిల్లలకు సరైన సమయములో, సకాలములో అవసరమైన చిత్సలు, ఫీజియోథెరపీ, స్పీచ్ థెరపీ, వంటి చికిత్సలు అందించడము వలన చిన్నారులలో ఈ సమస్యలను త్వరగా పరిష్కరించవచ్చని, నయము చేయవచ్చని అవగాహనా కల్పిస్తూ, ఇలాంటి పుట్టుకతో వచ్చే లోపాలకు జిల్లా బాలల ముందస్తు చికిత్సా (డైస్ ) కేంద్రములో అన్ని రకాల చిత్సలు అందించబడతాయని, ఈ సేవలను ప్రజలు సద్వినియోగము చేసుకోవాలని కోరారు

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ





శ్రీశైలం(విజయ సారథి):చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది.అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం అనగా శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

## డీడీఆర్ఎఫ్ఓ ధర్మారావుకు ఉత్తమ సేవా పురస్కారం..!!

కడప(విజయ సారథి):ఉగాది పురస్కారాలు – 2025 లో భాగంగా రాష్ట్ర పోలీసు, ఫైర్ సర్వీసు సేవా పతకాల్లో విశిష్ట సేవలు అందించినందుకు గాను వైఎస్ఆర్ కడప జిల్లా విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అధికారి (డీఆర్ఎఫ్ఓ).ఐ. ధర్మారావు కు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారాన్ని ప్రకటించింది.కాగా 2023 సంవత్సరంలో కడప పట్టణంలోని మద్రాసు రోడ్డులో స్క్రాప్ ఓపెన్ యార్డులో జరిగిన అగ్ని ప్రమాద సమయంలో చాకచక్యంగా ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్ నిర్వహించి. యార్డుకు సమీపంలోని కార్ల షోరూమ్, అపార్టుమెంట్లను ప్రమాదానికి గురికాకుండా కాపాడినందుకు, అలాగే. పులివెందుల ప్రాంతంలో ఎస్.ఎస్.ఎల్. ఫ్యాక్టరీలో సంభవించిన అగ్నిప్రమాద సమయాల్లో ఎంతో నైపుణ్యంతో వ్యవహరించి ఫ్యాక్టరీని, మిషనరీని నష్టపోకుండా కాపాడారు. 2025వ సంవత్సరంలో దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీలో ఆల్టర్నెటీవ్ ఫ్యూయల్ గోడౌన్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో. ఏడు అగ్ని మపక వాహనాలను రంగంలోకి దించి.ఫ్యాక్టరీలో ఎలాంటి నష్టాన్ని జరగకుండా ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్ ను నిర్వహించారు. ఈ విధంగా ఐ. ధర్మారావు జిల్లాలో జరిగిన వివిధ అగ్ని ప్రమాద సంఘటనల్లో తన క్రింది స్థాయి అధికారులకు తగు సూచనలు ఇచ్చి.. కోట్లాది రూపాయల విలువైన ప్రజా ఆస్తులను, ప్రాణాలను కాపాడడంలో ఎంతో సహాయ పడ్డారు. అంతేకాకుండా జిల్లాలో జరిగిన 71 రెస్క్యూ, ఎమర్జెన్సీ కాల్స్, 21 అత్యవసర కాల్స్ కు స్పందించి ఎంతో మంది విలువైన ప్రాణాలు కాపాడటంలో ధర్మారావు కీలకమైన పాత్ర పోషించారు. ఈయన జిల్లాకు వచ్చిన తర్వాత ఇండస్ట్రియల్ ట్రైనింగ్స్ ఏర్పాటు చేసి.. కార్మికులు, యాజమాన్యానికి ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్స్ పై అవగాహన కల్పించి... ఫ్యాక్టరీల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎంతో దోహదపడుతున్నారు.ఈ సందర్భంగా జిల్లా విపత్తుల స్పందన, అగ్నిమాపక అధికారి ధర్మారావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాలకు తనను ఎంపిక చేయడం గర్వాంగా ఉందన్నారు. తన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ సేవా పురస్కారం ఎంపికకు సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్, జేసీ అదితి సింగ్ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ ఉత్తమ సేవా పురస్కారం.. తన ఉద్యోగ ధర్మాన్ని, బాధ్యతలను మరింత రెట్టింపు చేస్తోందన్నారు



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com